Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్



## తిరుమలలో వైభవంగా కార్తీక పౌర్ణమి గరుడసేవ

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

శనివారం 16 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 147 పేజీలు 8 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## బిర్సాముండాకు నివాళులర్పించిన మోడీ



**పాట్నా-సూర్య వాస్తవం**

బ్రిటీష్ వలసవాదంపై తిరుగుబాటు చేసిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బీహార్‌లో జమూయిలో 'జన్‌జాతీయ గౌరవ్ దివాస్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ బిర్సాముండా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బిర్సా ముండా గౌరవార్థం స్మారక నాణెంను, పోస్టల్ స్టాంప్‌ను మోడీ ఆవిష్కరించనున్నారు. జన్‌జాతీయ గౌరవ్ దివాస్ వేడుకకు హాజరైన మోడీకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో భాగంగా నృత్య ప్రదర్శనకారులతో కలిసి ప్రధాని నృత్యం చేశారు. గిరిజనుల సాంప్రదాయ వేడుకల్లో భాగమైన ఢోల్‌ను కూడా వాయించారు. కాగా, సుమారు 6,640 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు గిరిజన వర్గాల అభివృద్ధికి, గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు

- మిగతా 2లో..

## ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకొచ్చి..

# విధ్వంసం సృష్టించారు

- గత ఎన్నికల్లో మునుపెన్నడూ లేనంతగా చైతన్యంతో ఓట్లు వేశారు
- కూటమి ప్రభుత్వం 57 శాతం ఓట్లతో ఎన్నికల్లో విజయం
- అనుకున్న దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగింది
- ప్రయోగాలతో విద్యా వ్యవస్థ నాశనం
- రూ.430 కోట్ల ప్రజాధనంతో రుషి కొండ ప్యాలెస్
- 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం.
- ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత శాసనసభ్యులదే
- రాజకీయ ముసుగులో నేరం చేస్తే కఠిన చర్యలు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకొచ్చి విధ్వంసం సృష్టించారని..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు మహా ఉద్యమంలా మునుపెన్నడూ చూడాని చైతన్యంతో ఓట్లు వేశారన్నారు. 13.5 శాతం గ్రోత్ గతంలో సాధించామని తెలిపారు. "2019లో ఒక్కఛాన్స్ అనేమాట చెప్పి అధికారంలోకి వచ్చారు.. నాకు నాలుగు అయిదు నెలలు పట్టింది. జరిగింది చూస్తే అనుకున్న దానికన్నా ఎక్కవ విధ్వంసం జరిగింది" అని తెలిపారు. జీవోలు పెట్టలేదని, సీఏజీకి కూడా లెక్కలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విభజన కన్నా ఈ అయిదు సంవత్స రాలు ఎక్కువ విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని చెప్పారు. అసమర్థ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే స్కీములు తెచ్చారని విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారని.. బ్రాండ్‌ను



- మిగతా 2లో..

## 'ఈపీఎస్ 95' సమస్యపై షర్మిల లేఖ

**అమరావతి-సూర్యవాస్తవం:** ఎంప్లాయిస్ పెన్షన్ స్కీం (ఇపిఎఫ్)-1995 పెన్షన్‌దారులకు ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక, కార్మికశాఖ మంత్రులు నిర్మలా సీతారామన్, ఎం మాండవీయను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రులకు ఆమె శుక్రవారం లేఖ రాశారు. ఇపిఎస్-95 పెన్షన్‌దారులకు అనుకూలంగా సుప్రీంకోర్టు రెండేళ్ల కిందట తీర్పు ఇచ్చినా కేంద్రం పట్టించుకోవడం లేదని లేఖలో పేర్కొన్నారు. ఈ ఆలస్యం ఇపిఎఫ్‌ఒ సంస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. మరోవైపు పెన్షన్‌దారులు తగినంత పెన్షన్ అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వీరికి ఏడాది కాలంగా పెన్షన్ విడుదల కావడం లేదన్నారు.



## ప్రధాని మోడీ విమానంలో సాంకేతిక లోపం

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ప్రధాని మోడీ ప్రయాణిస్తున్న వాయుసేన ప్రత్యేక విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఆయన జార?ండ్‌లోని దేవఘర్ విమానశ్రయంలో రెండు గంటల పాటు వేచిచూడాల్సివచ్చింది. దేవఘర్‌కు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బీహార్‌లోని జమూయిలో ఆదివాసీ నేత బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన 'జనజాతీయ గౌరవ్ దివస్' వేడుకల్లో పాల్గొని అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణమవ్వగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఆ తర్వాత

- మిగతా 2లో..



# గిరిజనుల భవిష్యత్తుకు చదువే మార్గం

## జిల్లా కలెక్టర్ డా.ఎస్.వేంకటేశ్వర్

**తిరుపతి-సూర్య వాస్తవం**

గిరిజన విద్యార్థులు బాగా చదువు కుంటే వారి భవిష్యత్తు బాగుం టుందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వారు సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక బైరాగిపట్టేడ గిరిజన భవనం నందు బర్సా ముండా జయంతి సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాల నిర్వహణ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సూర్యనారాయణ, ఎస్టీ కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పుష్పాంజలి ఘటించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన బిర్సా ముండా నీ స్ఫూర్తిగా తీసుకొని గిరిజన విద్యార్థులు అభివృద్ధిలోకి రావాలని తెలిపారు. గిరిజన అమ్మాయిలు పదవ తరగతి వరకు చదివి ఆపై చదువు మానేసి పెళ్లిళ్లు చేసుకోవడం వలన వారు అనుకున్న కలలను ఎప్పటికీ నెరవేర్చుకోలేరని తెలిపారు. ఉన్నత చదువుల వైపు ఆసక్తి పెంచుకోవాలన్నారు. కావున ప్రతి గిరిజన అమ్మాయిలు పదవ తరగతి వరకే కాకుండా ఉన్నత చదువులు చదివించాల్సిన బాధ్యత వారు తల్లిదండ్రులది అని తెలిపారు. బాల్య వివాహాలను నిర్మూలన దిశగా ప్రభుత్వం ఒకటే పరిష్కారం చూపదు ముఖ్యంగా తల్లిదండ్రులకు అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని

- మిగతా 2లో..



### టీటీడీ ప్రాణదాన ట్రస్టుకు

## రూ.50 లక్షలు విరాళం

**తిరుమల-సూర్య వాస్తవం:** బెంగళూరుకు చెందిన బీ.ఎం.కే.నగేష్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.50 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఆ మేరకు దాత డీడీని టీటీడీ అడిషనల్ ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా తిరుమలలోని వారి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# గిరిజనుల భవిష్యత్తుకు చదువే మార్గం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. గిరిజన సంఘాలు కూడా బాల్య వివాహాలు నిర్మూలన దిశగా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. అమ్మాయిలు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసుకోవడం వలన వెంటనే గర్భం దాల్చడం, ఆరోగ్య సమస్యలు రావడం చదువుకు కూడా దూరం కావాల్సి వస్తుందని, తల్లిదండ్రులు పెళ్లిళ్లకు ప్రయత్నించిన మీరే తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఇంకా చదువుకోవాలి అని తెలపాలి అన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ఎవరు మర్చిపోకూడదని తెలిపారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ గిరిజనుల సాంప్రదాయాలు, సంస్కృతి మరుగున పడిపోకుండా ఉండాలి అంటే స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే వంటి ముఖ్య కార్యక్రమాలలో సాంస్కృత కార్యక్రమాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో గిరిజన వసతి గృహాలలో వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి గిరిజన విద్యార్థి విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

ఎస్టీ కమిషన్ మెంబర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల జీవితాన్ని వారు కష్టసుఖాలను తెలుసుకునే విధంగా జన్ జాతీయ దినోత్సవంగా ప్రతి సంవత్సరం నవంబర్ 15 వ తేదీన జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం మహనీయులు చేసిన కృషిని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రతి గిరిజన విద్యార్థులు చదువుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన గిరిజన విద్యార్థులు చదువు సంస్కారంలో దేనిలోనూ తక్కువ కాదు కాబట్టి బాగా చదువుకున్నప్పుడే సమాజంలో మన జాతి మన కుటుంబాలు ఈ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. స్త్రీ, పురుష అనే భేదం లేకుండా అమ్మాయిలను బాగా చదివించాలి అప్పుడే సమాజంలో మార్పు అనేది వస్తుందని తెలిపారు. నేటికీ రేషన్, ఆధార్ ఓటర్ కార్డులు లేని ఎన్నో గిరిజన కుటుంబాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వము అమలు చేసే ప్రతి సంక్షేమ పథకానికి సద్వినియోగం చేసుకొనేల వీటిని రెడీ చేసుకోవానెల ఉండాలని తెలిపారు. మనం ఏ స్థాయిలో ఉన్న మన మూలాలు మరిచిపోకూడదని మన గిరిజ కుటుంబాలు అందరూ కూడా సమైక్యంగా ఉన్నప్పుడే మన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చు అని తెలిపారు.

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతిని ప్రతి సంవత్సరం నవంబర్ 15వ తేదీన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాలలో అన్ని జిల్లాల్లో జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈ రోజు బీహార్ లో రూ.6600 కోట్లతో గిరిజనుల సంక్షేమ పథకాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. గిరిజన సంక్షేమం దిశగా ధర్తీ ఆబ జంజాతీయ ఉత్కర్ష అభియాన్ పథకమును ప్రవేశపెట్టబడిందని ఈ పథకం కింద తిరుపతి జిల్లాలో మూడు మండలాలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మండలాల అభివృద్ధి కోసం 17 శాఖల సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసి కలెక్టర్ ఆధర్వంలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. బిర్సా ముండా గిరిజన జాతిలో చైతన్యం కలిగించిన నాయకుడని అలాగే బిఆర్ అంబేద్కర్ అగ్రవర్ణాలతో మనం కూడా సమానంగా ఉండాలనే ఉద్దేశంతో అనేక చట్టాలను తీసుకురావడం జరిగిందని ఈ అవకాశాన్ని గిరిజనులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్సాముండాకు నివాళులర్పించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

తోడ్పడనున్నాయని ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమాలతోపాటు జన్‌జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ నిర్మించిన 11 వేల గృహ ప్రవేశాల కార్యక్రమంలో కూడా మోడీ పాల్గొనున్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

## ప్రధాని మోడీ విమానంలో సాంకేతిక లోపం

(మొదటి పేజీ తరువాయి)

మరో విమానంలో మోడీ ఢిల్లీకి వెళ్లారు.

**రాహుల్ హెలికాప్టర్‌కు అనుమతులు జాప్యం**

కాగా జార్ఖండ్‌లోని గోడ్డాలో రాహుల్ గాంధీ హెలికాప్టర్‌కు కూడా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే ఇది సాంకేతిక సమస్య కారణంగా కాదు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి ఆయన హెలికాప్టర్‌కు క్లియరెన్స్ రావడంలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో ఆయన హెలికాప్టర్ 45 నిమిషాల పాటు గ్రౌండ్‌పైనే ఉండిపోయింది. అసెంబ్లీ ప్రచారాన్ని అడ్డుకోవాలనే రాహుల్ హెలికాప్టర్‌కు సమస్య వచ్చేలా 'కుట్ర' పన్నారని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. దీనిపై ఎన్నికల సంఘానికి కూడా కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు.

## నందమూరి బాలకృష్ణని పద్మభూషణ్‌కు నామినేట్ చేసిన ప్రభుత్వం



**తిరుపతి-సూర్య వాస్తవం:** తెలుగు చలనచిత్ర పరిశ్రమ అగ్ర నటుడుగా పేరుగాంచి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నట వారసత్వాన్ని తీసుకున్న నందమూరి బాలకృష్ణ కు పద్మభూషణ్ పురస్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నామినేట్ చేసింది. బాలకృష్ణ తన 14వ ఏట 1974లో రిలీజ్ అయిన తాతమ్మ కల సినిమా ద్వారా సినీ రంగంలోకి ప్రవేశించారు. 50 సంవత్సరాలు పైగా చలనచిత్ర పరిశ్రమలో ఉంటూ 100 సినిమాలు పైగా నటించిన నందమూరి బాలకృష్ణ అనేక విభిన్నమైన పాత్రల్లో నటించారు. రాజకీయంలో కూడా రాణించి ప్రస్తుతం శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం నియోజకవర్గానికి శాసనసభ్యునిగా వ్యవహరిస్తున్నారు. బాలకృష్ణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి రెండు నంది అవార్డులు, సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డు, ఇతర అనేక అవార్డులు లభించాయి.

### ఒక్క ఛాన్స్‌తో అధికారంలోకొచ్చి...

# విధ్వంసం సృష్టించారు!

(మొదటి పేజీ తరువాయి)



దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని.. దీంతో డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయా యన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7. 25 పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కరెంట్ కొన్నారన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఇసుకపైనా వ్యాపారం చేశారని.. దోపిడీ చేశారని ఆరోపించారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోపిడీ చేశారన్నారు. మద్యంలో ఇలా కూడా చేయొచ్చు అని మొదటి సారి చూశానన్నారు. వీళ్లదే మ్యానుఫ్యాక్చరింగ్, వీరే రవాణా, వీరే అమ్మారన్నారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లేదని.. సాయంత్రానికి ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు రావాలన్నారు. మొన్నటి వరకూ సైకో బ్రాండ్ దొరికిందని... ఇప్పుడు అన్ని దొరుకుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆనాటి మాట నిజమైంది..**

కూటమి ప్రభుత్వం 57 శాతం ఓట్లతో ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. 1994 ఆర్థిక మంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30 ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్టుగా నిజమైందన్నారు. ఇప్పుడు తెలంగాణా అగ్రస్థానంలో ఉందంటే దానికి కారణం టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన ఏపీకి తీవ్ర కష్టనష్టాలను మిగుల్చిందని.. కరెంటు ఛార్జీలు పెంచకుండా కొరత నుంచి మిగులు విద్యుత్ సాధించగలిగామన్నారు. రాజధాని కూడా లేకుండా ఉన్న రాష్ట్రానికి అమరావతి నిర్మాణం కోసం ప్రణాళికలు చేశామన్నారు. జీవోలు కూడా ఆన్‌లైన్‌లో లేకుండా గుట్టుగా పాలన చేశారని మండిపడ్డారు. రాజకీయాల్లోకి వచ్చి 45 ఏళు ,, అయినా మాకు ఓ టీవీ,పత్రిక లేవని.. అవినీతి అక్రమాల కోసమే రాజకీ యాల్లోకి వచ్చిన వారు.. వస్తూనే టీవీ, పత్రిక పెట్టుకుని పార్టీ పెట్టుకున్నారని విమర్శించారు. రైతు బజార్లు, తహసిల్దారు కార్యాలయాలను, హెల్త్ సెంటర్లను తాకట్టు పెట్టేశారన్నారు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి 25 వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు.

**ప్రయోగాలతో విద్యా వ్యవస్థ నాశనం**

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయకుండా కేంద్ర పథకాలను నిర్వీర్యం చేశారని వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు రూ.4500 కోట్లతో 30 వేల పనులు సంక్రాంతికే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెబుతున్నారన్నారు. జల్ జీవన్ మిషన్‌ను పూర్తిగా వినియో గించుకోకుండా నిలిపేశారని తెలిపారు. ఆ ప్రాజెక్టు ఉంటే ఇంటింటికీ కుళాయి వచ్చి సురక్షితమైన తాగునీరు అందరికీ అందేదన్నారు. ఉత్తర ప్రదేశ్ 1 లక్ష కోట్ల రూపాయలతో జల్ జీవన్ మిషన్‌తో తాగునీరు ఇస్తోందన్నారు. ప్రయోగాలతో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఇంగ్లీష్ మీడియం గురించి చెప్పి అందరినీ ఇబ్బంది పెట్టారని.. ఆయనే తొలిసారిగా ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు రూ. 9,74,556 కోట్లుగా ఇప్పటికి తేలిందన్నారు. ఇప్పుడు తలసరి అప్పు 1.44 లక్షలుగా ఉందన్నారు. " మా ప్రభుత్వం ఏదీ దాచటం లేదు అందుకే అన్ని జీవోలనూ బహిర్గతం చేస్తున్నాం. గత ప్రభుత్వంలో దాచిపెట్టిన చీకటి జీవోలను కూడా ఆన్ లైన్‌లో పెడుతున్నాం. ఇసుక మేం ఉచితంగా ఇస్తే వైసీపీ టన్నుకు 475 రూపాయలు వసూలు చేసింది. వైసీపీ హయాంలో వ్యక్తిగత ఆదాయం పెరిగి రాష్ట్ర ఆదాయం కూడా తగ్గింది. వ్యవసాయంలో వృద్ధి టీడీపీ హయాంలో 16 శాతానికి పైగా ఉంటే వైసీపీ వచ్చాక 10 శాతానికి తగ్గింది. ఇలా అన్ని వ్యవస్థలూ కలిపి వృద్ధి రేటు 10.6 శాతానికి పడిపోయింది. ఐదేళ్ల కాలంలో 6.94 లక్షల కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోయింది. తలసరి ఆదాయంలో తెలంగాణాతో పోలిస్తే ఏపీ 1.14 లక్షల మేర తక్కువ ఉంది. అమరరాజా బ్యాటరీస్ లాంటి కంపెనీ ఏపీ నుంచి వెళ్లిపోయి హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టారు. ఏపీ అంటే అపనమ్మకం ఏర్పడి పరిశ్రమలు ఎవరూ రాలేదు. 25 వేల కేసుల్లో సీఎస్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఇలా ప్రభుత్వ కార్యదర్శులు హైకోర్టులో చేతులు కట్టుకుని నిలబడాల్సిన పరిస్థితి. బటన్ నొక్కాలి కాబట్టి అప్పులు తెచ్చారు. ఒక విష వలయంలా అంతా మార్చేశారు. ఆ పరిస్థితుల్ని వివరించేందుకే 7 శ్వేతపత్రాలను విడుదల చేశాం" అని తెలిపారు. " రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. దాన్ని మళ్లీ పునర్నిర్మించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. పరిశ్రమల్ని, పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు ఆరు విధానాలు తీసుకువచ్చాం. పేదలు అన్నం తినే అన్నా క్యాంటీన్లను కూడా నిలిపేశారు. అందుకే 200కు పైగా క్యాంటీన్లను తిరిగి తెరిచాం. మద్యం, ఇసుక విధానాల్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత శాసనసభ్యులు తీసుకోవాలి. రాజకీయ ముసుగులో నేరం చేస్తే వారి ముసుగు తీసేసి శాంతిభద్రతలు కాపా డతాం. 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నాం. కేంద్ర సహకా రంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పట్టాలు ఎక్కాయి. వంశధార -గోదావరి -పెన్నా నదుల అనుసంధానం ద్వారా కరవు లేకుండా చేస్తాం . ఉచిత గ్యాస్ సిలెండర్ నేరుగా ఇచ్చేలా కార్యాచరణ చేస్తున్నాం. ప్రజల భవిష్యత్ కోసమే పెట్టుబడుల్ని తీసుకువస్తున్నాం. అనుమానాలు వదిలే యాలని పారిశ్రామిక వేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త ఉంది. అయినా చెత్త పన్ను వసూలు చేశారు. రాష్ట్రంలోని రహదారులపై ప్రతీ కిలోమీటరుకూ వందల సంఖ్యలో గుంతలు ఉన్నాయి. వాటిని పూర్తిగా మరమ్మత్తు చేసేందుకు నిధులు మంజూరు చేశాం. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు వస్తున్నాయి" అని వెల్లడించారు.

**అడవి పందుల మాదిరిగా...**

కల్లు గీతకార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు రిజర్వు చేసింది కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. అర్చకులకు వేతనాలు పెంచాం, వేదవిద్య చదివిన విద్యార్థులకు నిరుద్యోగ భృతి ఇస్తున్నా మన్నారు. ఒక వ్యక్తి అధికారంలో ఉండి చేసిన తప్పులకు ఇప్పుడు ప్రజలంతా ట్రూఅప్ కింద విద్యుత్ బిల్లులపై అదనపు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. ఇప్పుడు మళ్లీ ఆ వ్యవస్థను గాడిలో పెట్టామన్నారు. కక్షపూరిత రాజకీయాలతో ప్రజాస్వామ్యమే సిగ్గుపడేలా పోలీసు వ్యవస్థను వినియోగించారన్నారు. కరోనా సమయంలో మాస్కు ఇవ్వమని కోరిన సుధాకర్ అనే వైద్యుడ్ని వేధించి పిచ్చివాడిని చేశారని అన్నారు. ఆరు నెలల పాటు వివిధ శాఖల్లో తవ్వితే రూ. 9.74 వేల కోట్ల అప్పులు తేలాయని చెప్పారు. అడవి పందులు 10 శాతం పంటను తిని మిగతా 90 శాతం పంటను నాశనం చేస్తాయి. ఆ తరహాలోనే ఏపీలోనూ అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేశారు అంటూ విరుచు కుపడ్డారు. ప్రజలు నమ్మి ఓటేసినందుకు దుర్మార్గంగా పాలన చేశారన్నారు. సంపద సృష్టించేందుకు ఒక్క పనిని, ప్రాజెక్టును కూడా చేపట్టలేదని.. పెట్టుబడుల కోసం వస్తే పారిశ్రామిక వేత్తలను కూడా తరిమేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏ ఆడబిడ్డ అవమానపడొద్దు..**

ఈసారి ఎన్డీఏ అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో ఉన్న ఆస్తులు అమ్ముకుని వెళ్లిపోవాలని చాలా మంది చెప్పారన్నారు. రూ.430 కోట్ల ప్రజాధనంతో రుషి కొండ ప్యాలెస్ కట్టేసుకున్నారని.. పర్యావరణ విధ్వంసం చేసి కుటుంబ సభ్యుల కోసం కూడా ప్యాలెస్‌లు, ఆఫీస్‌లు కట్టేశా రన్నారు. ఎన్జీటీకి, హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు కూడా వైసీపీ ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇచ్చిందన్నారు. 700 కోట్లతో సర్వేరాళ్లు ,, పుస్తకాలు సొంత బొమ్మలేసుకుని దుర్వినియోగం చేశార న్నారు. ఇప్పుడు ఆ బొమ్మలు తీయటానికి డబ్బులు ఖర్చు అవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియాలో సైకోలను కూడా తయారు చేశారని.. కన్న తల్లిపైన కూడా పోస్టులు పెట్టి ఆమె శీలాన్ని కూడా శంకించేలా సామాజిక మాధ్యమాల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీఏ నేతలు ఎవరూ ఆలాంటి అసభ్యకరమైన పోస్టులు పెట్టరన్నారు. రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ అవమాన పడేందుకు వీల్లేద న్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య కరమైన పోస్టులు పెట్టటం వ్యవస్థీకృత నేరంగా మారిపోయిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జీఎస్‌టీ పెంపునకు అనుమతివ్వండి

- ఢిల్లీ పర్యటనలో కేంద్రాన్ని కోరిన చంద్రబాబు
- ఒక శాతం సర్‌ఛార్జీ మోపేందుకు ప్రతిపాదన
- గోదావరి-పెన్నా అనుసంధానికి సహకరించాలని విజ్ఞప్తి
- అమరావతిలో సింగపూర్ భాగస్వామ్య పునరుద్ధరణకు వినతి
- కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జైశంకర్‌తో భేటీ



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో విజయవాడ సహా పలు ప్రాంతాల్లో వరదల సంభవించిన కారణంగా ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందని, ఈ నష్టాన్ని పూడ్చుకునేందుకు రాష్ట్ర వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి)ని ఒక శాతం పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రముఖ వార్తా సంస్థ 'హిందూస్తాన్ టైమ్స్' శత వార్షికోత్సవ సభలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్‌తో వేర్వేరుగా భేటీ అయ్యారు. విజయవాడ వరదల్లో నష్టపోయిన ప్రాంతాల్లో మౌలిక సదుపా యాల కల్పనతో సహా నష్టాన్ని పూడ్చేందుకు జిఎస్‌టిపై ఒక శాతం సర్‌ఛార్జ్ విధించడానికి అనుమతి ఇవ్వాలని నిర్మలా సీతారామన్‌ను కోరారు. అలాగే గోదావరి–పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్రం ఆర్థిక సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్ర రాజధాని అమరావతిలో సింగపూర్ భాగస్వామ్యాన్ని పునరుద్ధించాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను చంద్రబాబు కోరారు. అమెరికాలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు నేపథ్యంలో భారత్‌పై దాని ప్రభావం తదితర అంశాలపైనా ఆయనతో చర్చించారు. ఇమ్మిగ్రేషన్ తదితర దౌత్య సంబంధిత వ్యవహారాల్లో తెలుగు ప్రజలకు, ప్రధానంగా విద్యార్థులకు సహకరించాలని ఆయన కోరారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలను తమ రాష్ట్రానికి పంపాలని, తాము అన్ని విధాలా ప్రోత్సహాకాలు అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీల సారాంశాన్ని టిడిపి ఎంపిలు కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవ రాయులు మీడియాకు వివరించారు. జిఎస్‌టి శాతం పెంపు, గోదావరి–పెన్నా నదుల అనుసంధానానికి సాయం అందించేందుకు నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే వీసాలు, ఇతర ఇమ్మిగ్రేషన్ వ్యహారాల్లో తెలుగు ప్రజలకు సహకరిస్తామని చంద్రబాబుకు జైశంకర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**మహారాష్ట్ర ఎన్నికల్లో నేడు ప్రచారం**

ఢిల్లీలో శనివారం జరిగే హిందూస్తాన్ టైమ్స్ వందేళ్ల వార్షికోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్ పాల్గొంటారు. అక్కడ నుంచి ముంబయి వెళ్లి మహారాష్ట్రలో ఎన్‌డిఎ తరపున జరిగే ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబు పాల్గొంటారు. ఆ తర్వాత అక్కడి నుంచి ఆదివారం సాయంత్రం అమరావతికి తిరుగు ప్రయాణమవుతారు.

## శ్రీ బిర్సాముండా జయంతి ఉత్సవాలు



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** శ్రీ బీర్సా ముండ 150 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామసభ, ఒరియంటేషన్ కార్యక్రమాన్ని ఇపప్పేంట 02 పంచాయతీ పరిధిలోని వేపామనుసత్రం గ్రామం లో శుక్రవారం మండల అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీపీవో రాజ్యలక్ష్మి, డీయెల్ పీఓ విజయ భాస్కర్, సికె దిన్నె ఎంపీడీఓ కుళ్లాయబాబు మరియు ఈ వోపీర్ఆర్డి వెంకటసుబ్బారెడ్డి ఇప్పపెంట 02 పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం మోహన్ బాబు, సర్పంచ్ సుబ్బరాయుడు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## జమాలుల్లా బాషా దర్గాను
## సందర్శించిన పీసీసీ జనరల్ సెక్రెటరీ

**రాయచోటి - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కేంద్ర మైన రాయచోటి పట్టణం లోని మాండవ్య నది తీరాన వెలసిన జమాలుల్లా, కమలుల్లా బాష దర్గాలను శుక్రవారం పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ) సందర్శించారు. రేపు జరగబోయే మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల ఎన్నికల్లో ఇండియా కూటమి



ఘనవిజయం సాధించాలని ఆయన ప్రత్యేక (దవ్వా) ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 2025 సంవత్సరం నుంచి రాష్ట్రంలో స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ లలో గట్టి పోటీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. పాలకపక్షం, ప్రతిపక్షం పార్టీలు విఫలమైనందున ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## కాపలాదారునిపై బండరాయితో దాడి

**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** ఇంటికి కాపలా ఉన్న కర్ణాటక వ్యక్తి తల పై గుర్తు తెలియని వ్యక్తులు బండ రాళ్లతో దాడి చేసినట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. కురబలకోట మండలం, అంగళ్లు సమీపంలోని చేనేత నగర్ లో కాపురం ఉంటున్న నజీర్ ఇంటికి కర్ణాటక కు చెందిన మహమ్మద్ బాషా (45) ఏడాది కాలంగా రాత్రి పూట కాపలా ఉంటున్నాడు. రాత్రి ఇంటి



ముందు పడుకుని ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు మహమ్మద్ తలపై బండరాయి వేసి చంపేందుకు ప్రయత్నించారు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని శుక్రవారం ఉదయం ఆరు గంటలకు గుర్తించిన స్థానికులు యజమానికి సమాచారం అందించడంతో వారు వెంటనే బాధితున్ని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు చికిత్సలు అందించి, అతని పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రిఫర్ చేశారు. డాక్టర్ల సలహా మేరకు నజీర్ కుటుంబం మహమ్మద్ భాషను వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వన్ టౌన్ సీఐగా ఎరిషావలి



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** మదనపల్లె 1టౌన్ సీఐగా ఎరిషావలి శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీఐ చాంద్ బాషా బదిలీపై అన్నమయ్య జిల్లా, రాయచోటి పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు వెళ్లారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ ఇటీవల సీఐల బదిలీలు, నియామక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎరిషావలి గతంలో రెండో పట్టణ ఎస్ఐగా 2010, 11లో పనిచేసిన అనుభవంతో సేవలు అందిస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల ను అరికట్టి బాధ్యతాయుతంగా పనిచేసి, ప్రజలకు సేవలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం మదనపల్లి డి.ఎస్.పి కొండయ్య నాయుడు ని కలిసి నట్లు తెలిపారు.

## బోరు మోటర్‌పై పడి రైతుకు తీవ్ర గాయాలు

**మదనపల్లె క్రైమ్ - సూర్యా వాస్తవం:** బావికి విద్యుత్ మోటర్ అమర్చే సమయంలో ప్రమాదవశాత్తు మోటార్ రైతు పై పడి కాలు విరిగడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. ఘటనపై బాధితుడి కుటుంబీకులు మదనపల్లె జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దమండెం మండలం మట్లి వారి పల్లి కు చెందిన రైతు చెన్నారెడ్డి (47), తన వ్యవసాయ బావికి బోరు మోటర్ అమర్చితుండగా,



ప్రమాదవశాత్తు మోటార్ రైతు కాలి మీద పడడంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. బాధిత రైతును వెంటనే 108 వాహనములు చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నాడు.

# జిల్లాలో ఇసుక కొరత లేదు..!

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**
**- మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా**



**అన్నమయ్య - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో ఇసుకకు కొరత లేదని... స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడ నుండి ఇసుక అంశంపై మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ఇసుక రీచ్‌లు ఎన్ని, పనిచేస్తున్నవి ఎన్ని, ఇంకను ప్రారంభించాల్సినవి ఎన్ని, రీచ్లలో అవసరమైన మేర ఇసుక అందుబాటులో ఉందా, ఇసుక సరఫరా కొరకు ఏజెన్సీల ఎంపిక, ప్రస్తుత ఇసుక రేట్లు, బల్క్ రిజిస్ట్రేషన్, సరఫరా, అంతర్రాష్ట్ర చెక్పోస్టులలో నిఘా తదితర అంశాలలో జిల్లాల వారీగా మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్లతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు ఫైనలైజ్ చేయని చోట్ల వెంటనే టెండర్లను పిలిచి ఒక వారంలోగా ఏజెన్సీలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు ఇసుకను అందిస్తోంది. సరిహద్దు చెక్పోస్టల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న మొత్తం ఐదు ఇసుక రీచులు ఉన్నాయని తెలిపారు. ఇందులో మూడు ఇసుక రీచ్ లు పని చేస్తున్నాయని... అందులో అవసరమైన మేర ఇసుక లభ్యత అందుబాటులో ఉందన్నారు. అలాగే ఒకే మండలం నందలి వీరబల్లి, మట్లి లలో త్వరలో ఇసుక రీచ్‌లు ప్రారంభిస్తామన్నారు. స్థానికంగా చిన్న చిన్న సమస్యలతో రీచులు ప్రారంభం కాలేదని, స్థానికులతో మాట్లాడి త్వరలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అయితే స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, మైనింగ్ శాఖ ఏడి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ పనులపై పురోగతి సాధించాలి

**- ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు ప్రభుత్వ ప్రాధాన్యత పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య - సూర్య వాస్తవం:** పల్లె పండుగ పనులపై దృష్టి సారించి పురోగతి సాధించాలని, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు ప్రభుత్వ ప్రాధాన్యత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది, ఎంఈఓ లు తదితరులతో... ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలు, పల్లె పండుగ పనులు, విద్యార్థులకు అపార్ ఐడీల మంజూరు, సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎమ్మార్వోలు పిజిఆర్ఎస్ అర్జీదారులతో తప్పనిసరిగా మాట్లాడి క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎమ్మార్వోలు ఆధార్ మంజూరు కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారికి కేటాయించిన రహదారుల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంఈఓ లు, ఎంపీడీవోలు సమన్వయంతో విద్యార్థులకు అపార ఐడీలను త్వరగా మంజూరు చేయాలన్నారు. కొన్ని మండలాలలో విద్యార్థుల హాజరు తక్కువగా ఉందని ఎంఈఓ లు దీనిపై దృష్టి సారించాలన్నారు. సర్వే శాఖ సిబ్బంది. సర్వే రాళ్లపై ఉన్న చిత్రాలను తొలగించే పనిలో పూర్తిగా నిమగ్నమై త్వరితగతిన చిత్రాలను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు దితరులు పాల్గొన్నారు.

# మండలంలో కార్తీక పౌర్ణమి వేడుకలు





**దువ్వూరు - సూర్య వాస్తవం:** కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలతో పాటు పలు దేవాలయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో శివాలయం లకు చేరుకుని 365 ఒత్తులు నువ్వుల నూనెతో భక్తులు దీపాలు వెలిగించారు. అలాగే శివునికి పంచామృతాభిషేకం, పాలాభిషేకం, కుంకుమ అర్చన, పూజలు నిర్వహించారు. పాతదూవ్వూరు లోని శివాలయం తో పాటు పుల్లారెడ్డిపేట, గుడిపాడు, గొల్లపల్లె, పెద్ద సింగన పల్లె, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల గుండాల ఈశ్వర స్వామి, నీలాపురం గ్రామ సమీపంలో వెలసిన కోండ్రాయిడుస్వామి, కానగుడురు తదితర గ్రామాలలో వెలసిన శివాలయం, దువ్వూరులోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రంగు రంగుల పూలతో శివలింగం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే ఇతర దేవాలయాలలో పెద్ద ఎత్తున భక్తులు పూజలు నిర్వహించారు. అక్కడికొచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాట్లు నిర్వహించారు. పాత దువ్వూరులోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సై వినోద్ కుమార్ పాల్గొని అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దువ్వూరు పోలీసులు దువ్వూరు మండల భక్తులు పాల్గొన్నారు. గ్రామాలలో రాత్రికి దేవాలయాలలో హరిభజన, కోలాటం నిర్వహించారు.

## గ్రామాలాభివృద్ధిపై ప్రణాళికలతో ముందుకు వెళ్లాలి




**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల కార్యాలయంలో సర్పంచులకు గ్రామ అభివృద్ధి పనులపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ జయచంద్రరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి ఎంపీడీవో రామకృష్ణ లు మాట్లాడుతూ ముందుగానే ప్రణాళికలను సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులతో ముందుకు వెళ్లాలని ముందుగానే గ్రామ సమస్యల పై దృష్టి పెట్టాలని ముఖ్యంగా గ్రామా లలో త్రాగునీరు, పారిశుద్ధం, వీధిలైట్లు, డ్రైనేజ్, తదితర అభివృద్ధి పనులు పై దృష్టి పెట్టాలని గ్రామాలలో మంచినీటి మోటార్లు చెడిపోతే కచ్చితంగా వాటికి మరమ్మతులు చేయించి గ్రామస్తులకు మంచినీటి సమస్య ను తీర్చాలని వారు తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని వాటి వెంటనే పరిశీలిస్తామని వారు తెలిపారు. గ్రామాలలో వీధిలైట్లపై దృష్టి పెట్టాలని లైట్లు వెలగనచో మరమ్మతులు చేయించి గ్రామస్తులకు వెలుగు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీలో నిధులను చేసుకోవాలని తెలిపారు. పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ అక్బల్ భాష, హౌసింగ్ ఇంచార్జి డి ఈ గోపాలకృష్ణయ్య, ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి నూతన కార్యవర్గం



**దువ్వూరు - సూర్య వాస్తవం:** దువ్వూరు ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ రవి తెలిపారు. దువ్వూరు మండల క్లస్టర్ స్థాయి జవననో పాదుల వనరు కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం అనుసంధానం పౌండేషం ఏకలాజికల్ సెక్యూరిటీ సంస్థ ఆధ్వర్యంలో దువ్వూరు మండల మండలం లోని మండల సమైఖ్య కార్యాలయం నందు శనివారం మండలంలోని వివిధ గ్రామాల సభ్యులు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రవి మాట్లాడుతూ ఉమ్మడి వనరుల గురించి పచ్చదనాన్ని నింపలని, ఉమ్మడి వనరులను కాపాడి, వంకలు, వాగులు, చెరువులు, పోరంబోకు కొండలు, గుట్టలలో మొక్కలు నాటి పచ్చదనాన్ని నింపలని జిల్లా కోఆర్డినేటర్ రవి తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా మండల ఉమ్మడి వనరుల అభివృధి సమితిని ఏర్పాటు చేయడమైనదని రవి తెలిపారు. ఉమ్మడీ వనరుల అభివృద్ధి సమితి అధ్యక్షులుగా జేష్ఠది వేమయ్య, ఉపాధ్యక్షులుగా పల్లె మురళి మోహన్, సెక్రెటరి, దండు సురేష్ బాబు, జాయింట్ సెక్రెటరి టి. ఓబులేసు, మరికొందరిని కమిటి సభ్యులు గా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షులు వేమయ్య మాట్లాడుతూ పరిశ్రమలను, పశుసంపదలను కాపాడుకోవడం, పచ్చదనాన్ని నిలుపుకోవడం వంటివి తెలియజేశారు.

# అఖిల భారత సహకార వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



**రాయచోటి - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో 71వ అఖిల భారత సహకార వారోత్సవాల వాల్ పోస్టర్లను సంయుక్త కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించు కోబోతున్నామని, వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. నవంబర్ 14 న సహకార మంత్రిత్వ శాఖ యొక్క కొత్త కార్యక్రమాల ద్వారా సహకార సంఘాల బలోపేతం చేయు కార్యక్రమాలు,15 న సహకార సంఘాలలో నూతన ఆవిష్కరణలు, సాంకేతికత మరియు సుపరిపాలన కార్యక్రమాలు, 16 న వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాల పాత్ర కార్యక్రమాలు, 17 న సహకార సంఘాలు వ్యాపార ప్రయోజత సంస్థలుగా రూపాంతరం చెందే కార్యక్రమాలు, 18 న సహకార సంఘాల మధ్య సహకారాన్ని పెంపొందించే కార్యక్రమాలు, 19 న మహిళలు, యువత, బలహీన వర్గాల కొరకు సహకార సంఘాల కార్యక్రమాలు, 20 న సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో మరియు మెరుగైన ప్రపంచ నిర్మాణములో సహకార సంఘాల పాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్ రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణపై శిక్షణ



**కడప - సూర్య వాస్తవం:** ఔషధాలు తయారీ, ఆరోగ్య సంరక్షణ అన్న అంశంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప రసాయన శాస్త్ర విభాగం మరియు ఐక్యుఏసి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ స్టార్ స్టేటస్ ప్రోగ్రాంలో భాగంగా గుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ అన్న అంశంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం 13- 11- 24 నుండి 15- 11- 24 వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పురుషుల కళాశాల మరియు ప్రభుత్వం మహిళా కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫైజర్ అరవిందు గ్లాండ్ ఫార్మ వంటి ప్రముఖ ఔషధ పరిశ్రమలలో విశేష అనుభవమున్న రామ్ వనపర్తి ఫార్మా బ్రిడ్జి ట్రైనింగ్ అకాడమీ ఔషధ పరిశ్రమ రంగంలో ప్రొడక్షన్ క్వాలిటీ కంట్రోల్ మరియు క్వాలిటీ ఆస్సూరెన్సు రంగాలలో ఉండే ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలను సృష్టించే వ్యవస్థాపకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. స్టార్ట్ డిబిటి కోఆర్డినేటర్ డాక్టర్ వై సావిత్రి స్టార్ కాలేజ్ స్టేటస్ ప్రోగ్రాం కింద జరిగే అన్ని కార్యక్రమాలలో విద్యార్థులు విశేషంగా పాల్గొని లబ్ధి పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రమేష్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బి రామచంద్ర ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ బి రాజేశ్వరి విభాగాధిపతి డాక్టర్ పి.రవి శేఖర్ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి నాగేశ్వర్రెడ్డి, డాక్టర్ బి మహేష్ మరియు శ్రీమతి షాహిన్ మేడమ్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంగా ముగించారు.

# విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష ఫీజులు వసూలు




**రాయచోటి - సూర్య వాస్తవం:** జిల్లాలో ఇంటర్ పరీక్ష ఫీజు పదవ తరగతి పరీక్ష ఫీజు పేరుతో ఇంటర్ బోర్డు మరియు పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష నిర్ణయించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలలను నియంత్రించడంలో డీఈవో సుబ్రహ్మణ్యం ఇంటర్ విద్యాధికారి కృష్ణయ్యలు విఫలం చెందారని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మండిపడ్డారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వద్ద మాట్లాడుతూ జిల్లాలో రాయచోటి, మదనపల్లె, పీలేరు, రైల్వే కోడూరు, రాజంపేట,తంబళ్లపల్లె ప్రాంతాల్లో ఇంటర్ బోర్డు, పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష ఫీజు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు అధికంగా వసూలు చేస్తున్నారని ఎటువంటి రసీదు కూడా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు పాఠశాల విద్యాశాఖ నిర్ణయించిన ఫీజు ప్రకారమే ప్రవేట్ జూనియర్ కళాశాలల పాఠశాలల యాజమాన్యాలు తీసుకునేటట్లు ఇంటర్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్వయాన విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు రాయచోటి పట్టణ నాయకులు జాహిద్,సాయి నాయక్, అమీర్ పాల్గొన్నారు.

# శివునికి విశేష పూజలు




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** శివ దేవునికి ప్రీతికరమైన కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ప్రొద్దుటూరు శైవాలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఆలయ మూలవిరాట్టులైన అగస్త్యేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీ దేవికి, గణపతి, కుమార స్వామి, అయ్యప్ప స్వామికి, పట్టణంలోని పెన్నానది తీరాన వున్న రాజరాజేశ్వరీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ మూలవిరాట్టులైన రామలింగేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీ దేవికి, గణపతి, కుమార స్వామి, వీరభద్ర స్వామికి, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశ్వేశ్వర స్వామికి, చాముండేశ్వరి దేవికి, పెన్నా నది ఒడ్డున వున్న అమృతేశ్వరాలయంలో అమృతేశ్వర స్వామికి, పార్వతీ దేవికి, పట్టణంలోని బొల్లవరంలో, బుడ్డాయపల్లె లో వున్న పార్వతీ పరమేశ్వరాలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, పుష్పాలంకరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కార్తీక దీపాలు సమర్పించారు.

# కూటమి పాలనతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** కూటమి పాలనతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గోపవరం పంచాయతీ ద్వారకనగర్‌లో వారు రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మోష, నాయకులు పొట్టి లక్ష్మిరెడ్డి, ధనియాల రాఘవరెడ్డి, బచ్చల ప్రతాప్, లక్ష్మణ్, పుల్లయ్య, సుధాకర్, గురివి రెడ్డి, జయరామి రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, మల్లెల భాస్కర్ రెడ్డి, రిటైర్డ్ మిల్ట్రీ మోహన్ రెడ్డి, అంజి, ధనుంజయ ఆచారి, అల్లా బాకష్, కుళ్ళు సీను, రామయ్య యాదవ్, కుళాయి రెడ్డి, అంగడి సీను, రామలింగా రెడ్డి, నాగరాజు ఆచారి, డాక్టర్ వాసు, తెలుగు యువత సునీల్, ఓబులేసు, సూరి, నరసింహ, పంచాయతీ రాజ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, గోపవరం గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



**లక్కిరెడ్డిపల్లె - సూర్య వాస్తవం:** కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా పలు ఆలయాలలో శివనామ స్మరణతో శివాలయాలు భక్తులతో మారుమోగాయి. తెల్లవారుజాము నుండి ఆలయాలలో భక్తులు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వ భారతి స్కూల్ సమీపంలోని రెడ్డివారిపల్లె మార్గంలో వెలసిన శివాలయంలో అర్చకులు హరీ స్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి, భుదేవమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వసుందర గోల్డెన్ ఈగల్ ఎక్జిబిషన్ ప్రారంభోత్సవం



**రాయచోటి - సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్ సాయి హాల్ వెనుక శుక్రవారం సాయంత్రం రాయచోటి పట్టణం నూతనంగా ఏర్పాటు చేసిన వసుందర గోల్డెన్ ఈగల్ ఏక్సిబిషన్ ను శుక్రవారం యజమాని మల్లికార్జున ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి ఏక్సిబిషన్ ను ప్రారంభోత్సవం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంచాయతీలో అభివృద్ధి పనులు నిర్వహిస్తాం

**- యువ నాయకులు బచ్చల వీరప్రతాప్**



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు నిర్వహిస్తామని టిడిపి యువనాయకులు బచ్చల వీరప్రతాప్ తెలిపారు. శుక్రవారం స్థానిక గోపవరం పంచాయితీ సబ్డేషన్ హౌసింగ్ బోర్డులో జరుగుతున్న సిసి రోడ్ల పనులను ఆయన, నాయకుడు దోడియం సుబ్బారెడ్డి, ఇంజనీరు అధికారులు పర్యవేక్షించారు.

# అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడొద్దు

**- మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య**



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడ వద్దని మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక హౌసింగ్ బోర్డు ఆచార్య కాలనీలలో ఎన్ఆర్జీఎస్ స్కీమ్ కింద ఏర్పాటు చేస్తున్న రోడ్డు నిర్మాణాల గురించి తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, పంచాయతీ అధికారులు నాయకులు, చర్చించారు.

# యువకుడి ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం:** కుటుంబ కలహాలతో ఓ యువకుడు పెళ్లయిన ఆరు నెలలకే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వన్ టౌన్ ఎస్ఐ అన్సర్ బాషా తెలిపారు. మదనపల్లె పట్టణం కదిరి రోడ్డులోని రెడ్డి కాలనీలో కాపురం ఉంటున్న షేక్ రహంతుల్లా 26, భార్య తహసీన్ తో గొడవపడి, తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఇంట్లో ఉన్న పురుగు మందు తాగి శుక్రవారం సాయంత్రం ఆత్మహత్యా యత్నానికి పాల్పడడంతో కుటుంబీకులు గమనించి, స్థానికుల సాయంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఎస్సారైటీలో అన్ లాకింగ్ ది ఫ్యూచర్స్ బై మేషన్ లెర్నింగ్‌పై సెమినార్



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక సాయి రాజేశ్వరీ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగి కళాశాలలో సిఎస్ఈ డిపార్టుమెంట్ హెచ్ఓడి డాక్టర్ వై. సుబ్బారెడ్డి, కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి బిటెక్ సిఎస్ఈ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు “అన్ లాకింగ్ ది ఫ్యూచర్స్ బై మేషన్ లెర్నింగ్” పై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మెషీన్ లెర్నింగ్ యెక్క పరివర్తనా ప్రభావం, వివిధ రంగాలలో భవిష్యత్తును రూపొందించే సామర్థ్యం పై దృష్టి సారించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ అనేది కేవలం ఒక సాధనం మాత్రమే కాకుండా టెక్నాలజీ, భవిష్యత్తుకు ఒక మూలరాయి వంటిదన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి సెమినార్ లోని పలు అంశాలను అవగాహన చేసుకోవాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బండ్లపల్లి కుల్లాయప్ప



**నార్పల - సూర్య వాస్తవం:** బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గా బండ్లపల్లి గ్రామానికి చెందిన కుళ్లాయప్పను ప్రభుత్వం నియామకం పట్ల మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారంనార్పల మండలం టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కుల్లాయప్ప మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్వి సభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏర్రినాగప్ప, టిడిపి నాయకులు ఆలం నాగార్జున నాయుడు, రంగారెడ్డి, పి ఎల్.నారాయణ, బొగ్గు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీఈ రాజశేఖర్‌ను కలిసిన టీడీపీ నాయకులు



**పామిడి - సూర్య వాస్తవం:** శుక్రవారం రోజున గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనల మేరకు పామిడి పట్టణ టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, జిల్లా తెలుగు యువత కార్యదర్శి కరూరు శివశంకర్, గుత్తి పట్టణం నందు ఎలక్ట్రికల్ డి ఈ రాజశేఖర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించి పామిడి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి రోడ్డు విస్తరణ లో భాగంగా రోడ్డుకి అడ్డగా ఉన్న కరెంటు పోల్స్, ఐరన్ పోల్స్ తీసేసి సిమెంట్ పోల్స్ వేయవలసిందిగా డి ఇ నీ కోరడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన డి ఇ రాజశేఖర్ కచ్చితంగా గుమ్మనూరు జయరాం చేపట్టిన అభివృద్ధి పనులకు సహకారం అందించి పామిడి పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**రాప్తాడు - సూర్య వాస్తవం:** రాప్తాడు మండల పరిధిలోని బుక్కచెర్ల గ్రామపంచాయతీ నందు బెంచి ఆదినారాయణ రెడ్డి (53) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రైతు తన ట్రాక్టర్ ట్రాలీని ఇంజన్ తో పైకి ఎత్తినప్పుడు అది కిందికి దిగకపోవడంతో దాన్ని రిపేర్ చేస్తున్న సమయంలో ట్రాలీ ఒక్కసారిగా మీదపడడం వలన రైతు అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య లలిత ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబం సభ్యులు తేరుకోలేని షాక్‌లో కన్నీళ్లతో విలువలాడుతున్నారు. ఉన్న పలంగా రైతు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రైతులకు నష్ట పరిహారం అందించాలి



**నార్పల - సూర్య వాస్తవం:** గురువారం కురిసినటువంటి అకాల వర్షానికి వరి పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం నుంచి నష్టపరిహారము అందించేవిదంగా చూడాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సోదరి బండారు కిన్నెర శ్రీ అధికారులను కోరారు. యల్లనూరు మండలంలోఅకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటను శుక్రవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సోదరి బండారు కిన్నెర శ్రీ పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రాని నేపథ్యంలో రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కిన్నెర అధికారులను కోరారు. డిసిఎంఎస్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేల చూడాలని సూచించారు. అనంతరం నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదే వర్షం కు బుక్కరాయసముద్రం మండలంలో కూడా దాదాపు 400 ఎకరాల్లో వరి పంట నష్టపోయినట్లు సమాచారం.

## వైన్ షాపులో చోరీ




**పత్తికొండ - సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా దేవనకొండ లోని భవ్య వైన్ షాప్ లో చోరీ చేస్తున్న దొంగ దొంగతనం చేస్తూ ఎత్తుకు వెళుతున్న చోరీ దృశ్యాలు సిసి కెమెరాలలో రికార్డ్ అయ్యాయి. సీసీ కెమెరా ఆధారంగా దొంగను గుర్తించి దొంగను ఎవరైనా గుర్తిస్తే, 9502334445 కు సమాచారం ఇవ్వాల్సిందిగా స్థానిక పోలీసులు తెలిపారు.

# పేదల ఇళ్ల స్థలాల సాధనకై పోరాడాలి



**పత్తికొండ - సూర్య వాస్తవం:** పేదలు ఇళ్ల స్థలాల ఇంటి నిర్మాణ సాధనకై సీపీఐ చేపట్టిన కార్యక్రమాలకు లబ్దిదారులు ముందుకు రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపు ఇచ్చారు. గురువారం రోజు పత్తికొండ తుగ్గలి మద్దికేర మండల సమితి సమావేశం స్థానిక చదవాలి నందు సిపిఐ పత్తికొండ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా బి గిడ్డయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలు కేటాయించాలని కోరారు. ఇళ్ల స్థలాల లబ్దిదారుల్లో 90శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారని చెప్పారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక్క సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి లక్షా ఎనభ్కెవేలు మాత్రమే ఇచ్చిందన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల లే అవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇసుక, ఇటుక, ఇనుము, కంకర ధరలు పెరిగిన కారణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ నెల 18వ తేదిన ఇళ్ల లబ్దిదారులతో సచివాలయాల్లో అర్జీ సమర్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ శ్రేణులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన పేదల జాబితా రూపొందించాలని సూచించారు. లబ్దిదారులను భారీ ఎత్తున సమీకరించిన అన్ని సచివాలయాల్లో పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పించేలా సీపీఐ నాయకత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. వాటిని సచివాలయాల్లో సమర్పించేందుకు అవసరమైన సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం కంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించని కారణంగా ఇళ్లను లబ్దిదారులకు కేటాయించలేదన్నారు. బ్యాంకు రుణాలు తీసుకున్న కారణంగా ఇంటిలోకి వెళ్లకుండానే బ్యాంకు యాజమాన్యం నుంచి రుణాలు చెల్లించాలంటూ లబ్దిదారులకు డిమాండ్ నోటీసులు వస్తున్నాయని చెప్పారు. గ్రామాల్లో పట్టణాల్లో ఇళ్లలేని పేదలు అధిక సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఇళ్లు, ఇంటి స్థలాల లబ్బిదారులను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. లబ్దిదారులను సమీకరించే సందర్భంలో విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనలు చేపట్టాలి ఎన్నికల హామీలను విస్మరించి కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు భారీగా పెంచిన నేపథ్యంలో అన్ని పట్టణాలు, నగరాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 19వ తేదిన విజయవాడలో వామపక్షాలు నిరసన కార్యక్రమం చేపట్టాయని తెలిపారు. 20 నుంచి 30వ తేది వరకు అన్ని పట్టణాల్లో, నగరాల్లో పెంచిన విద్యుత్ చార్జీలను వ్యతిరేకిస్తూ సభలు, సదస్సులు, రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) ఆదేశాల మేరకు ఇప్పటికే ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.6, 072 కోట్లు భారం వేయగా, డిసెంబరు నుంచి మరో రూ.11, 820 కోట్లు వసూలు చేసుకునేందుకు డిస్కమ్‌లు సిద్ధం అవుతున్నాయని చెప్పారు. విద్యుత్ భారాలపై ప్రభుత్వానికి నిరసనలు తెలియజేయాలన్నారు. సారించాలన్నారు. డిసెంబరులో కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా పార్టీ నాయకత్వం దానికి అనుగుణంగా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సమావేశాలనికి అధ్యక్షత వహించిన సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమల చేయకుండా మాటలు చూస్తూ కాలాపురం చేస్తూ ప్రజల మోసం చేస్తే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఇప్పటికే అనేక రకాలుగా రైతులు నిరుద్యోగులు విద్యార్థులు మహిళలు ఎన్నికల కొద్ది ముందు చొప్పున వాగ్దానం నెరవేస్తారని ఎదురుచూస్తున్నారని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం వారి ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నబి రసూల్ తుగ్గలి మద్దికేర మండల కార్యదర్శి సొంతం నాగరాజు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారు నుంచి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేంద్ర కుమార్ ఉమాపతి సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న తిమ్మయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దు ఎఐవైఎఫ్ తాలూకా నాయకులు అన్వేష్ పెద్దయ్య సిపిఐ ప్రజాసంఘాల నాయకులు గిడ్డియ్య మునిస్వామి సుంకన్న శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయాలి




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** పత్తికొండ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి పక్కా ఇల్లు మంజూరు చేయాలని ఈనెల 18వ తేదీన పేదలకు, ఇళ్ల స్థలాలు గ్రామాలలో అయితే, మూడు సెంట్లు స్థలం, పట్టణాలలో అయితే రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని, అలాగే పక్క ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల దగ్గర జరిగే ధర్నాను, జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ పిలుపునిచ్చారు శుక్రవారం రోజు పత్తికొండ పట్టణంలోని కోయ నగర్ రామకృష్ణారెడ్డి నగర్ గ్రామ సచివాలయాలకు సంబంధించి నటువంటి, ప్రజల దగ్గరకు వెళ్లి, సిపిఐ పార్టీ ,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ముద్రించిన, ఇళ్ల స్థలాల అర్జీలను, పేదలకు ఇచ్చి కరపత్రాలను పంచుతూ, ధర్నాను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, గతంలో ఎంతోమంది, నిలువ నీడ లేనినిరుపేదలు ఇళ్ల స్థలాల కొరకు అనేకసార్లు అర్జీలు, ధర్నాల రూపంలో ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లిన, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన చెందారు. ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం ,ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇస్తామని, ఇల్లు నిర్మించుకునే వారికి 4 లక్షల రూపాయలు ఇంటికి సంబంధించిన ముడి సరుకుల సామాగ్రిని ఉచితంగా అందిస్తామని ప్రకటన చేస్తూ, అధికారంలోకి వచ్చిందని వారు తెలిపారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల దగ్గరకు వెళ్లి, ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్జీలను, అర్హులైన నిరుపేదలతోనే పెట్టించి, ఈ నెల 18 న గ్రామ సచివాలయం ముందు సిపిఐ పీ వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, గ్రామ సచివాయల కార్యదర్శి కి ఈ అర్జీలను ఇస్తామని వారు తెలిపారు. ఇచ్చిన అర్జీలను ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఏ ఏ గ్రామాల్లో నిరుపేదలు ఉన్నారు. ఏ ఏ గ్రామాల్లో అర్హత కలిగిన ఇల్లు నీర్పించుకునేందుకు అర్హులు ఉన్నారో, వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను, ఇటుక, సిమెంటు, ఇనుము, కంకర, ఇసుక తదితర ముడి సరుకులను ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు నాగేంద్ర, శ్రీరాములు, కౌలుట్ల ప్రసాద్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి



**గుమ్మగట్ట - సూర్య వాస్తవం:** గుమ్మగట్ట మండలం తాళ్ళకెర గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలతో అర్జీలు స్వీకరించడం జరిగింది. పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల చొప్పున మంజూరు చేయాలి. సీపీఐ గుమ్మగట మండలం సీపీఐ కార్యదర్శి తిప్పేస్వామి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు. గతం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళింది కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు చెప్తున్నా వైసీపీ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళింది. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు పట్టాలు నిరుపయోగకంగా మారాయి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీ అనంతరం ఇచ్చిన హామీని త్వరితగతిన ప్రారంభించాలి ప్రతి పేద ఇంటికి 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం కూడా జరిగింది ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే సిమెంట్ ఇసుక ఇటుక ఇనుము కంకర రాత్రి పెరిగిన ఐదు లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని సిపిఐ పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. పేదల ఇళ్ళ నిర్మాణానికి సిమెంటు ఇసుక ఇనుము కంకర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలి ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలి మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల రెండు సెంట్లు చొప్పున ఇళ్లస్థలా కేటాయించాలి ఆయా కాలనీలలో రోడ్లు విద్యుత్తు త్రాగునీరు డ్రైనేజీ పాలగల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిందిగా తెలియజేస్తున్నాము. ఈ సమస్యపై సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా నవంబర్ 18న వ్యక్తిగత అర్జీలు సమర్పణ గ్రామ సచివాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాధమ్మ దేవరాజు భద్రి బుట్టలింగ అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంక్ వార్షికోత్సవాలు

**పామిడి - సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలో ఉన్నటువంటి గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్ జిలన్ సీఈఓ మహేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా అనంతపురంజిల్లా, డిసిపిఓ అరుణ కుమారి, పాల్గొని బ్యాంకు వార్షికోత్సవాల గురించి వచ్చిన ఖాతాదారులందరికీ తెలియజేశారు. అలాగే పామిడి టౌన్ బ్యాంకు ఖాతాదారులు తీసుకున్న లోన్స్ తిరిగి కట్టడంలో గాని నెంబర్ వన్‌గా పామిడి ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దాదా, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



# ఆస్పత్రి అభివృద్ధికి సహకారం అందిస్తా..!

**- ఎంపీ నిధులతో మహా ప్రస్థానం కేటాయింపు**
**- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**




**అనంతపురం బ్యూరో - సూర్య వాస్తవం:** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి ఎంపీ నిధులు రూ.14 లక్షలతో కొనుగోలు చేసిన కొత్త మహాప్రస్థానం వాహనాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓలు డాక్టర్ హేమలత.జి, పద్మజ, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 నాగమణి పాల్గొన్నారు.సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు . ఆస్పత్రికి వచ్చే రోగులు, వార సహాయకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అందిస్తున్న సహకారం మరచిపోలేమని ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత.జి అన్నారు. ఇక్కడి ఆస్పత్రికి వచ్చే రోగులు అందరూ పేద, మధ్య తరగతి వారే కావడంతో దురదృష్టవశాత్తు పరిస్థితి చెయ్యిదాటి చనిపోయే వారిని స్వగ్రామాలకు తరలించాలంటే వారికి శక్తికి మించిన భారంగా మారిందన్నారు. పేదల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎంపీ నిధుల కింద మహాప్రస్థానం బహూకరించడం ఆనందంగా ఉందన్నారు. అందుకు ఎంపీకి జిల్లా ప్రజలతో పాటు తాము కూడా రుణపడి ఉంటామని చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి రోగులను అత్యవసర పరిస్థితుల్లో జీజీహెచ్ కు తరలించాలంటే చాలా ఇబ్బందిగా ఉందని, అక్కడికి ఒకే అంబులెన్స్ ను ఎంపీ నిధులతో మంజూరు చేయాలని డాక్టర్ హేమలత ఎంపీని కోరారు.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మన జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండడం గర్వం గా ఉందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అక్షర క్రమంలోనే కాదు..ఆరోగ్యం విషయంలోనూ రాష్ట్రంలో ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. అందుకు పెద్ద దిక్కుగా ఉన్న జీజీహెచ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని ప్రకటించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి అవసరమైన అంబులెన్స్ ను తన కొత్త కింద మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రోగులు, వారి సహాయకులకు మెరుగైన వసతులు కల్పించే విషయంలోనూ, ఆస్పత్రి అభివృద్ధి గురించి ఆలోచిస్తూ ఎప్పుడూ తనతో చర్చించే ఆర్.ఎం. హేమలత.జి.చొరవను ఎంపీ ప్రశంసించారు. అనంతరం మహా ప్రస్థానం వాహనాన్ని ఎంపీ ప్రారంభించారు. ఆ తరువాత ఆస్పత్రి ఆవరణలోని పలు భవనాలు, ప్రదేశాల్లో పర్యటించి అక్కడ చేపట్టాల్సిన నిర్మాణాల గురించి అధికారులతో చర్చించారు.

# శాప్ ఛైర్మన్‌ను కలిసిన బత్తిన లోకనాథ్



**పత్తికొండ - సూర్య వాస్తవం:** తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాప్ ఛైర్మెన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడలో ని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్. తెలుగుదేశం పార్టీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నరసింహులు చౌదరి, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వెంకటపతి, ఆఫీస్ ఇంచార్జ్ హరినాథ్ గౌడ్ అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బత్తిని లోకనాథ్ మాట్లాడుతూ పత్తికొండలో క్రీడలను అభివృద్ధి చేయడానికి మీ యొక్క సహాయ సహకారాలు కోరుతూ పత్తికొండ క్రీడామైదానం మరియు కె.వి.కె స్టేడియం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలనీ కోరారు. కొన్ని సమస్యలను షాప్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల మరియు కళాశాల క్రీడలు జరిగేటప్పుడు తీవ్రమైన ఎండ, వర్షం పడకుండా పేవిలియన్ బిల్డింగ్ స్టేజ్, స్టెప్స్ కు శాశ్వతంగా షెడ్ వేపించాలన్నారు. పత్తికొండ ప్రజలు ఫిట్నెస్ మెరుగు పరుచు కొనటకు కె వి కె స్టేడియంలో ఇప్పుడు ఉన్న పాత జిమ్‌ను ఆధునికరించాలని అన్నరు. బాడ్మింటన్(షటిల్) ఆడుటకు, శిక్షణ ఇవ్వడానికి ఇండోర్ బాడ్మింట్ కోర్టులో వుడ్‌ను ఆధునికరించి గ్రీన్ మ్యాట్ వేపించాలన్నారు.యువ క్రీడాకారులు కు ఉదయం, సాయంత్రం క్రీడా శిక్షణ ఇవ్వడానికి కెవికె స్టేడియంకు పాత కోచ్ ను శాశ్వతంగా నియమించాలనీ ఫుట్ బాల్, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి క్రీడా పరికరాలకు నిధులు కేటాయించా లన్నారు. క్రీడాకారులకు తీవ్రమైన నీటి కొరత ఉన్నందున శాశ్వతంగా మంచి నీరు ట్యాంక్ ను ఏర్పాటు చేయాలనీ కోరారు. క్రికెట్ నెట్స్ అభివృద్ధి కి నిధులు కేటాయించాలనీ విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా క్రీడా మైదానంకు శాశ్వతంగా గేట్ ఏర్పాటు చేయాలన్నారు. క్రీడామైదాణంలో వాకింగ్ కు మరియు అథ్లెటిక్స్ లో శిక్షణ ఇవ్వడానికి 200మీ ట్రాక్‌ను నిర్మించాలనీ క్రీడామైదానంలో క్రీడాకారునిల భద్రతకు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఒక సీసీ టి.వి కెమెరాను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమస్యలు పరిష్కారించడం వలన క్రీడాభివృద్ధి చెంది పత్తికొండ క్రీడాకారులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయి లో రాణించి పత్తికొండ నీయోజకవర్గానికి మంచి పేరు వస్తుంది అని తెలియజేశారు.

# సచివాలయ ప్రాంగణంలో ధర్నాను జయప్రదం చేయండి



**కోడుమూరు - సూర్య వాస్తవం:** ఇల్లు లేని నీరుపేదలకు, ఇళ్ల స్థలాలు గ్రామాలలో అయితే, మూడు సెంట్లు స్థలం, పట్టణాలలో అయితే రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని ,అలాగే ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇచ్చి, ఇటుక, సిమెంటు, కంకర ఇనుము, తదితర ముడి సరుకులను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల దగ్గర జరిగే ధర్నాను, జయప్రదం చేయాలని సీపీఐ కోడుమూరు మండల కార్యదర్శి బి.రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వర్కూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ కోడుమూరు మండల కార్యదర్శి బి రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి రాష్ట్ర వ్యాప్తంగా అధికారంలోకి వచ్చిన, ప్రతి ప్రభుత్వాన్ని ఎంతోమంది, నిలువ లేని నిరుపేదలు ఇళ్ల స్థలాల కొరకు అనేకసార్లు అర్జీలు, ధర్నాల రూపంలో ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లిన ,ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన చెందారు. ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం, ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇస్తామని, ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షల రూపాయలు ఇంటికి సంబంధించిన ముడి సరుకుల సామాగ్రినిఉచితంగా అందిస్తామని ప్రకటన చేస్తూ, అధికారంలోకి వచ్చిందని వారు తెలిపారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల దగ్గరకు వెళ్లి, ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్జీలను, అర్హులైన నిరుపేదలతోనే పెట్టించి, ఈనెల 18న గ్రామ సచివాలయం ముందు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం,, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, గ్రామ సచివాలల కార్యదర్శి కి ఈ అర్జీలను ఇస్తామని వారు తెలిపారు. ఇచ్చిన అర్జీలను ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఏ ఏ గ్రామాల్లో నిరుపేదలు ఉన్నారు ,ఏ ఏ గ్రామాల్లో అర్హత కలిగిన ఇల్లు నీర్పించుకునేందుకు అర్హులు ఉన్నారో,వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను, ఇటుక, సిమెంటు, ఇనుము, కంకర, ఇసుక తదితర ముడి సరుకులను ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వర్కురు గ్రామ శాఖ నాయకులు రాముడు, మునిస్వామి, మండల సహాయ కార్యదర్శి వీరంజినేయులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పురోగతే మా ధ్యేయం




**రాయదుర్గం టౌన్ - సూర్య వాస్తవం:** రాయదుర్గం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల యందు విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు. విద్యార్థినీ పిల్లల భవిష్యత్తు గురించి రాబోవు పబ్లిక్ పరీక్షల్లో వారి ప్రతిభకు అవసరమైనటువంటి సూచనలు అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల మీద తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డి విజయభాస్కర్ గారి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ కార్డ్స్ ను అందచేయడం జరిగింది. అలాగే సాయంత్రం 4:00 నుండి 4:45 వరకు తప్పక విద్యార్థులను చదివించి వారి కోసం ప్రత్యేకంగా టైమ్ కేటాయించి వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. సమావేశానికి సీనియర్ అధ్యాపకులు జ్ఞానేశ్వర్, లైబ్రరీయన్ వెంకటేష్ నాయక్, గణిత అధ్యాపకులు మురళీకృష్ణ అధ్యాపకులు కోట రమేష్, జైరాజ్, శ్రీరాములు ఈ సమావేశానికి హాజరై విద్యార్థులు సరైన పద్ధతిలో ఇంటిలో తల్లిదండ్రుల దగ్గర అధ్యాపకులు దగ్గర మెలగవలెను తెలియజేస్తూ వారి చదువును ఎలా కొనసాగించాలో మెళకువలు తెలుపుతూ అందరి యొక్క ఆలోచనలను వారితో పంచుకోవడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ సత్కార్ మహాసభకు మాదిగలు



హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం: అనంతపూర్ పట్టణంలో నేడు జరుగు ఎమ్మార్పీఎస్ సత్కార మహాసభకు హిందూపురం నుండి భారీగా మాదిగలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గొల్లపురం గంగాధరప్ప ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు జై మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు, ఆర్ జె ప్రకాష్ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ టాటా సుమో వాహనాల్లో అనంతపూర్ పట్టణానికి తరలి వెళ్లారు, ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ మాదిగ సత్కర్ మహాసభలో పాల్గొని మాదిగల అభివృద్ధిగురించి ప్రసంగించడం జరుగుతుందని గొల్లపురం గంగాధర్ తెలిపారు. మాదిగల అభ్యున్నత కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన కె ఎస్ బాబు ఆశయానికి అనుగుణంగాఆర్ జె ప్రకాష్ మాదిగల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టులో ఫీల్ దాఖలు చేశారని తద్వారా అత్యున్నత సుప్రీం కోర్ట్ న్యాయస్థానం మాదిగల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఎస్సీరిజర్వేషన్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు విరాళం



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** ఆంజనేయ స్వామి పరమభక్తుడైన వై సి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో హిందూపురం పట్టణంలోని సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆంజనేయస్వామి రాతి ఏకశిలా విగ్రహం అభివృద్ధికోసం మాజీ మున్సిపల్ ఛైర్మన్ జె.వి అనిల్ కుమార్ 2 లక్షల 7 వేల రూపాయలు విరాళంగా అందించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణానికే తల మాణికంగా నిలుస్తున్న ఆంజనేయ స్వామి రాతి ఏకశిలా విగ్రహ ఏర్పాట్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంచి నైపుణ్యత గల శిల్పులచే ఆంజనేయస్వామి రాతి ఏకశిల విగ్రహం చూడముచ్చటగా చెక్కుతున్నారు. శుక్రవారం మాజీ మున్సిపల్ ఛైర్మన్ జెవి అనిల్ కుమార్ ఎంతోదృఢ సంకల్పంతో ట్రస్ట్ ఛైర్మన్ వైసీ చంద్రశేఖర కు 2 లక్షల7వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు జేవి అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీమాజీ ఛైర్మన్ రాయల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కోడూరు బేకరీ గంగాధర కు ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు సతీష్ కుమార్, నాయకులు ఆంజనేయులు, నాగార్జున, ఆనంద్, నరసింహులు, లేపాక్షి నర్సింహులు, పూలమతి నారాయణప్ప, ఆర్టీసీ బాబయ్య తదితరులు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికైన బేకరీ గంగాధరకు అభినందనలు తెలియజేస్తూ పూలమాల, శాలువా కప్పి సన్మానం చేశారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** ద్విచక్ర వాహనాన్ని దొంగలించిన వ్యక్తి శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం భానుకోట గ్రామానికి చెందిన భూపతి నీ స్థానిక కళ్యాణదుర్గం బైపాస్ లోని ఓలా సర్వీస్ సెంటర్ లో దగ్గర బుల్లెట్ ద్విచక్ర వాహనాన్ని దొంగలించిన బండిని



అమ్మాలని ప్రయత్నించగా అనంతపురం నాలుగో పట్టణ సిఐ కే సాయినాథ్ వచ్చిన సమాచారం మేరకు రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ ను దొంగలించి అమ్ముకోవాలని శుక్రవారం నాడు అనంతపురం పట్టణంలోని స్థానిక చంద్రబాబు కొట్టాల సర్కిల్ వద్ద ఆటో స్టాండ్స్ అనుభవంలో ఉండగా నాలుగో పట్టణ పోలీసులు ద్విచక్ర వాహన దొంగ భూపతిని అదుపులో తీసుకొని అతని వద్ద నుంచి పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని అతడిది కోర్టు ఎదుట హాజరు పరిచారు. నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించి రెడ్డిపల్లి జైలుకు తరలించడం జరిగింది. ద్విచక్ర వాహన దొంగలు పట్టుకోవడంలో ముఖ్యభూమిక పోషించిన ఎస్సై రాంప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్ శివయ్య, రవి, రామాంజనేయులు, మహేష్ లను సిఐ కే సాయినాథ్ అభినందించారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే వారి హెచ్చరిక




**పామిడి - సూర్యవాస్తవం:** పామిడి మండల పరిధిలోని కొండాపురం గేటు మరమ్మత్తులో ఉన్నందున ప్రజలకు చిన్న విన్నపం 16, 17,18 ఈ మూడు రోజులు మరమ్మత్తు పనులలో భాగంగా గేటు మూసి వేయబడును కావున ప్రజలు చర్చి దగ్గర ఉన్న రాస్తారో వెళ్లవలసిందిగా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇట్లు ఎస్ ఎస్ ఇ /పి . ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ జి,రవిబాబు సూచించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మున్సిపల్ కౌన్సిలర్ దాము



**కుప్పం - సూర్య వాస్తవం:** కుప్పంలో ఇటీవల మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఉన్న డాక్టర్ డి సుధీర్ తన పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన సంగతి పాఠకులకు విదితమే. అయితే ఖాళీ అయిన ఆ మున్సిపాలిటీ చైర్మన్ పదవిని తమకు కేటాయించాలని కోరుతూ కుప్పం మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, బీసీ నేత, 19 వార్డు కౌన్సిలర్ జి. దామోదరం (జిమ్ దాము) శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను ఆయన కార్యాలయంలో కలిశారు. మున్సిపల్ చైర్మన్ పదవికి తన అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఆది నుంచి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న తనకు ఈ చైర్మన్ పదవిని కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. దాంతోపాటు నామినేటెడ్ పదవులలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తాము ప్రతిపక్షంలో ఉన్నా పోరాడి 25 మంది కౌన్సిలర్ సభ్యులలో ఆరు మంది తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు గా గెలుపొందామని అందులో బీసీ సామాజిక వర్గానికి చెందిన ఐదు మంది ఉన్నామని సీఎంకు తెలిపారు. గతంలో మున్సిపల్ చైర్మన్ పదవి ఓసి లకు కేటాయించిన కారణంగా ఈసారి ఆ పదవిని తమ వాల్మీకి కులస్తులకు కేటాయించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం చంద్రబాబును కోరినట్లు దాము తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కుప్పం మున్సిపల్ కౌన్సిలర్ జాకీర్ అహ్మద్ ఎంపిటిసి ఉమాపతి లు ఉన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**బంగారుపాళ్యం - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కె.జి.సత్రం సమీపంలోని ఛీకూరిపల్లి గ్రామానికి శివార్లలో గల సిద్దేశ్వరకొండపై శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రకృతి ఒడిలో వెలసిన శ్రీ పార్వతి సమేత సిద్ధేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నెల్లి చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. స్వామి, అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. గుడి నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అలాగే శుక్రవారం రాత్రి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి శివకోటి భజనలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక చుట్టుపక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్‌గా ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు



**చిత్తూరు - సూర్య వాస్తవం:** ఇటీవల రాష్ట్రంలో జరిగిన అడిషనల్ ఎస్పీల సాధారణ బదిలిలో భాగంగా అన్నమయ్య జిల్లా లో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లా కు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ గా బదిలీపై వచ్చి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయములో బాద్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపియస్ ని ఎస్.పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు 1989 బ్యాచ్ లో ఎస్సైగా పోలీసుశాఖలో చేరారు. కడప జిల్లాలో ఎస్.ఐ., సి.ఐ. గా 17సం.లు, కర్నూల్ జిల్లలో సి.ఐ. మరియు డి.ఎస్పీ గా 12సం.లు, విజయవాడ ఏసీపీ గా 3 సం.లు, ఈస్ట్ గోదావరి జిల్లాలో 1సం. రోజులు అడిషనల ఎస్పీ అడ్మిన్ గా పనిచేసి ప్రస్తుతం అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ గా ఈరోజు పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



**చిత్తూరు - సూర్య వాస్తవం:** అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు నగరానికి నీళ్లు కేటాయిస్తూ జీఓ విడుదలైన శుభ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన చిత్తూరు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు అభిమానులు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ మాజీ దివంగత ఎమ్మెల్యే సత్యప్రభ అడవి పల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరుకు త్రాగునీరు తేవడానికి పునాది వేశారన్నారు. ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రత్యేక చొరవతో గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం కాబడిన బృహత్తర పథకానికి 0.785 టిఎంసి నీటిని అడవిపల్లె రిజర్వాయర్ నుండి చిత్తూరుకు అనుమతిస్తూ సీఎం నిర్ణయం తీసుకోవడం జీవోను విడుదల చేయడం హర్షనీయం అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఏకైక సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

### - జిల్లా జాయింట్ కలెక్టర్






**చిత్తూరు - సూర్య వాస్తవం:** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పేర్కొన్నారు. శుక్రవారం జెడ్ పి సమావేశ మందిరము నందు జిల్లాలోని ఎం ఈ ఓ లు, సిఆర్ఎంటిఎస్ లు, ఎంఎల్ఆర్‌పిఎస్ లతో టీచింగ్ అట్ రైట్ లెవెల్ కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిధి గా జిల్లా జాయింట్ కలెక్టర్ విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి కి విద్యార్థి దశ చాలా కీలకమని,ప్రాథమిక విద్య పటిష్టంగా ఉన్నట్లయితే వారు పై తరగతుల్లో రాణించగలరని తెలిపారు. ప్రతి తరగతి లో బాగా చదివే విద్యార్థులతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులు కూడా ఉంటారని, ఉపాద్యాయులు బాగా చదివే వీరితో పాటు వెనుకబడిన విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాల పెంపు పట్ల ప్రత్యేక శ్రద్ద చూపి వారికి ప్రాథమిక విద్యను అందించాలన్నారు. 3, 4, 5 వ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా బృందాలుగా విభజించి వారికి అర్థమయ్యే విధంగా ఓపిక తో విద్యను భోదించాలని పేర్కొన్నారు. భోధనా అభ్యాసనా సామాగ్రిని ఉపయోగించిఉపాద్యాయులు బోదన చేయాలని తద్వారా అభ్యసనా సామర్థ్యం పెంపొందించాలన్నారు. ఈ సందర్భముగా ట్రైనీ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ.. ఉపాద్యాయులు ప్రతీ విద్యార్థి యొక్క వారి స్థాయి ని అర్థం చేసుకొని వారి విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి యొక్క అభ్యసన స్థాయిని బట్టి వారికి ఎలా భోదించాలో అర్థం చేసుకొని భోదించాలన్నారు. విద్యార్థులకు ఆట పాటల ద్వారా భోదన పట్ల ఆసక్తి పెంచేలా కృషి చేయాలని తెలిపారు. టీచింగ్ అట్ రైట్ లెవల్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భముగా జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి మాట్లాడుతూ.. అందరికీ విద్య అందరి పాఠశాల ఉద్దేశ్యము తో 6 నుంచి 15 సంవత్సరాలు కలిగిన వారికి విద్య అందించడం మన భాద్యత అని, వారికి ఉన్నత విద్య అందించడానికి సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో టీచింగ్ అట్ రైట్ లెవెల్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రతి విద్యార్థి అంగన్వాడీ నుంచి ప్రాథమిక విద్య, ఉన్నత విద్యలకు వస్తారని, వారికి ఏదోక సందర్భంలో వారి వయసుకు తగ్గ నైపుణ్యాలలో, బేసిక్ లలో లోపం వస్తుంటుందని, ఈ లోపాలను సరిదిద్దేందుకు ఈ శిక్షణను నిర్వహిస్తున్నాన్నారు. జిల్లా సమగ్ర శిక్ష ఏ పి సి వెంకటరమణ మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రాథమిక దశల లోనే చదవడం, రాయడం గణిత నైపుణ్యాలను పెంపొందించడం లో టీచింగ్ అట్ రైట్ లెవల్ శిక్షణ ఎంత గానో ఉపయోగ పడు తుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా ప్రధమ్ రాష్ట్ర నిర్వాహక సభ్యులు వినోద్ దీపక్, టీచింగ్ అట్ ది రైట్ లెవల్ కు సంబందించిన పూర్తి శిక్షణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమములో చిత్తూరు జిల్లా సమగ్ర అకాడమిక్ మానిటర్ అధికారి ఇంద్రాణి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు



**చిత్తూరు - సూర్య వాస్తవం:** భారతదేశంలో బ్రిటిష్ వాళ్ళ యొక్క వలస వాద వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండాని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతీయ గౌరవ్ దివస్ (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2024 ) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తి ల తో కలసి ముఖ్య అతిథిగా డి ఆర్ ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వాళ్ళ యొక్క వలస వాద వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా గిరిజన తెగకు చెందిన టువంటి యువకుడు తనకు ఉన్న జ్ఞానంతో బ్రిటిష్ వాళ్ళ ను ఎదిరించిన నాయుకుడు భగవాన్ బిర్సా ముండా ను స్ఫూర్తిగా తీసుకోవాలని గిరిజన నాయకులకు బాలికలకు చూచించారు. ప్రస్తుత సమయం లో పుస్తకాలకు సంబంధించిన విజ్ఞానం కొరబడుతుందని, పిల్లలు ఎక్కువ సెల్ ఫోన్ వాడకం పై శ్రద్దపెట్టుతున్నారని, స్వాతంత్ర సమరయోధుల వారి జీవిత చరిత్రను నేటి విద్యార్థులు చదివి చైతన్యం కావాలన్నారు. భగవాన్ బిర్సా ముండా (1875 - 1900) 25 సంవత్సరాల వయస్సులోనే తరతరాల కు స్ఫూర్తి కలిగించి చరిత్రలో నిలిచిరాని, గిరిజన జాతి లో చైతన్యం తెచ్చిన నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలను జరుపుకుంటు మనం గుర్తుపెట్టుకుమాని తెలిపారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరు గిరిజనుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ఆములు చేస్తున్నారని తెలిపారు. ధర్తి ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 878 గ్రామాలను, చిత్తూరు జిల్లా లో, పలమనేరు మండలం, జగమర్ల గ్రామమును కేంద్ర ప్రభుత్వము ఎంపిక చేసియున్నారని తెలిపారు. ధర్తి ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్ క్రింద దేశంలో రాబోవు 5 సంవత్సరములలో గిరిజనులకు 20 లక్షల పక్క గృహాలు, 2.35 లక్షల గిరిజన కుటుంబాలకు విద్యుదీకరణ, గిరిజన గ్రామాలకు 1000 సంచార మెడికల్ యూనిట్లు, 2 లక్షల మంది గిరిజనులకు ఎఫ్ ఆర్ ఎస్ పట్టాలు, గిరిజన గ్రామాలకు 25 వేల కిమి రోడ్డు సౌకర్యము, 8 వేలు అంగన్వాడీ కేంద్రాలు, గిరిజన విద్యార్థుల కు 1000 వసతి గృహాలు, 29,462 గిరిజన గ్రామాలకు మంచి నీటి సౌకర్యాము, 5 వేల గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యాము,సికిల్ సెల్ వ్యాధి అవగాహన మరియు సామర్థ్య కేంద్రాలు ఏర్పాటు మరియు గిరిజన నై పుణ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజన పోరాట యోధుడు బిర్సా ముండా 150 వ జయంతిని నవంబర్ 15 న జన జాతీయ గౌరవ్ దివస్ జరువుకోవడం చాలా ఆనందంగా ఉందని, గిరిజనుల పిల్లలందరిని బడికి పంపించి చదివించుకోవాలని గిరిజన సంఘాల నాయకుల కు చూచించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి గిరిజన నాయుకులై న బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, కారం తమ్మన్నా దొర, గాము ఘంటం దొర, గాము మల్లు దొర, బోనంగి పాండు పడల్, సంకోజి ముకుంద, గోకిరి యో రేసు, కుడుముల పెద్ద బయన్న, హనుమంతప్ప, మర్రి కామయ్య, తంబుర్రయ్య దొర, తగ్గి వీరయ్య దొర, పూలతమ్మయ్య, స్వాతంత్ర సమరయోధులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ కార్యాలయ సిబ్బంది మురళి, ముత్తు, పూర్ణిమ, బాను, ప్రిన్సిపాల్ రేఖ, గిరిజన నాయకులు దేవరాజులు, సుబ్బరాజు, రాము, యన్ జి ఓలు, ధనశేఖర్, రంగాచారి, పాఠశాల సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడానికి అనుమతి మంజూరు చేయాలి



**చిత్తూరు - సూర్య వాస్తవం:** ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు చిత్తూరు జిల్లా అధ్యక్షులు, వి.దామోదరం, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షులు దాసరి చంద్ర, జీ డీ నెల్లూరు నియోజకవర్గంలో అధ్యక్షులు పి .రఘు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, బైరెడ్డిపల్లి మండలం దాసర్లపల్లి గ్రామం లోని ప్రభుత్వ భూమిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడానికి వెళితే బైరెడ్డిపల్లి మండలం తాసిల్దార్ అడ్డుకోవడం సరికాదన్నారు. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం దాసర్లపల్లి గ్రామం గ్రామంలోని ప్రజలు ప్రభుత్వ భూమిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ట చేయడానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ కి చిత్తూరు జిల్లా రెవెన్యూ అధికారి ద్వారా దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు దాసరపల్లి దళితులకు సంబంధించిన భూములను ప్రభుత్వ కార్యాలయలు గ్రామ సచివాలయం కార్యాలయానికి, రైతు భరోసా కేంద్ర కార్యాలయానికి, గ్రామ పంచాయతీకి, రెండు వాటర్ ట్యాంకులు నిర్మించుకోవడానికి పాఠశాల భవనానికి, రాములు వారి గుడి కొండపైన మహాద్వారానికి దారిని కల్పించి సహకరించిన గ్రామస్తులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించు కోవడానికి అనుమతి ఇవ్వకపోవడం చాలా అన్యాయం అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అంబేద్కర్ విగ్రహం పెట్టుకోవడానికి సంబంధిత మండల అధికారులను ఆదేశించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఇష్టారాజ్యంగా బ్యానర్లు పెట్టొద్దు



**చిత్తూరు - సూర్య వాస్తవం:** నగరంలో ఇష్టారాజ్యంగా సినిమా పోస్టర్లు, బ్యానర్లు పెట్టవద్దని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో సినిమా థియేటర్ల యజమానులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇష్టారీతిన సినిమా పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు, స్వచ్ఛత ప్రక్రియకు ఇబ్బందిగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో నగరంలో సినిమా, పోస్టర్లు బ్యానర్లను ఎక్కడబడితే అక్కడ అతికించరాదని, ప్రధానంగా ప్రభుత్వ స్థలాల్లో పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర, ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఆలయంలో అన్నదానం




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ చిన్నమ్మ, పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది ఆహారం స్వీకరించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తాను పరోపకారం చేయాలనే ఆలోచనతో అన్నదానం ఎంచుకున్నానని వివరించారు. మరిన్ని రోజుల పాటు ఈ అన్నదానం నిరంతరాయంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, టైలర్ ప్రసాద్, సోమాపురం చక్రవర్తి, టైలర్ దస్తగిరి, ఏసునాథరెడ్డి, డ్రైవర్ భాష పాల్గొన్నారు.

## ఘనంగా కోటి దీపోత్సవం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** కార్తీక పౌర్ణమి సందర్భంగా శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ స్వామినీ శివదర్శనానంద సరస్వతీ మాతాజీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ గీతాశ్రమంలో నిర్వహించిన కొటిదీపోత్సవం ఘనంగా నిర్వహించారు. పరవ శివుని విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో పల్లకి సేవను శివనామ స్మరణల మధ్య జరిపారు. వైదిక మంత్ర పఠనం, శివలింగాని మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోల్లర శతనామావలి, బిల్వార్చనలను వేద మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివదర్శనానంద సరస్వతీ మాతాజిభక్తుల నుద్దేశించి మాట్లాడుతూ పరమశివునికి కార్తీక మాసం ఎంతో ప్రీతికరమని, కార్తీక మాస విశిష్టతను వివరించారు. భక్తితో శరణు వేడితే తప్పక కోరికలు తీర్చే భోళాశంకరుడని శివుని మహిమలను, గొప్పతనాన్ని తెలిపారు. కార్తీక పౌర్ణమి ప్రాధాన్యతను కొటి దీపాలు వెలిగించడం ద్వారా కలిగే శుభాలను భక్తులకు వివరించారు. స్వామివారికి సప్తహారతులు, మహానీరాజనం తదితర పూజలు చేశారు. అనంతరం జ్వాలాతోరణాన్ని వెలిగించి పరమశివున్ని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. జ్వాలాతోరణ భస్మాన్ని భక్తులు నుదిటి పై ధరించారు. మైదానంలో శివలింగాకారంలో ఏర్పాటు చేసిన ప్రాంతంలో భక్తులు శివనామస్మరణలు చేస్తూ కోటి దీపాలు వెలిగించి తమ కోరికలు తీర్చమని శరణువేడారు. కోటి దీప కాంతిలో ఆ ప్రాంతం నూతన శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తిగీతాలకు విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శన భక్తులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఏర్పాట్లను శివదర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీట పల్లేటి ప్రభాకరరెడ్డి, ట్రస్టీలు చెన్నకేశవులు, వెంకట రమణ. భక్తులు పర్యవేక్షించారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**సిద్దవటం - సూర్యవాస్తవం:** సిద్దవటం మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి, అష్టోత్తర (108) మహాలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురష్కరించుకొని శివ పార్వతుల ఉత్సవ మూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివ పార్వతుల ఉత్సవ మూర్తులను అలంకరించి వేధిక పైకి చేర్చారు. స్వామివారికి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గుణపతి పూజ, పుణ్యహావాచనం, కంకణాధారణ, జీలకర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాలు వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించిన వేదపడితుల వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. రాత్రి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అంతే గాకుండా కొందరు మహిళా భక్తులు ఆలయం ఆవరణంలో కార్తీక దీపాలను వెలిగించారు. వచ్చిన భక్తుకు ఆలయ నిర్వాహకులు సోమా బాబు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే నిత్యపూజ కొనలో, కాపర్తీశ్వర కోన, జ్యోతి సిద్దవటేశ్వర ఆలయం, సిద్దవటం శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



**వీరబల్లి - సూర్య వాస్తవం:** వీరబల్లి మండల కేంద్రంలోని షిర్డీ సాయి మందిరం, స్థానిక హరిహరాదుల ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని భక్తులు వేకువ జామున నుంచి విరివిగా పాల్గొని దేవుని దర్శించుకున్నారు. వీరబల్లికి చెందిన రామ్మోహన్ దంపతులు సత్యనారాయణ వ్రతం చేపట్టారు. ఆలయంలో భక్తులు వేలాదిగా దీపాలు వెలిగించి పూజలు చేశారు.వచ్చిన భక్తులకు వెంకటయ్య, లక్ష్మి శేఖర్ లు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా స్థానిక హరియారాదు ఆలయంలో భక్తులు కార్తీకదీపం వెలిగించి తమ మొక్క వలెను తెచ్చుకున్నారు ఈ కార్యక్రమానికి వందలాది మంది మహిళలు పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపిపి రాజేంద్ర నాథ్ రెడ్డి, సిరిగిరి కుళాయి రెడ్డి, విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి, మల్లేష్, నాగ మాల్ రెడ్డి, శీను, హరినాథ్ రెడ్డి, రామాంజులు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నాగరాజు**



**సిద్దవటం - సూర్యవాస్తవం:** పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు దూరమవుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కే. నాగరాజు తెలిపారు. సిద్దవటం మండలంలోని ప్రాదమిక ఆరోగ్య కేంద్రం పి. కొత్తపల్లి మరియు టక్కోలు ఉప కేంద్రం పరిధిలోని బి.సి. కాలనిలో శుక్రవారం జరిగిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కే. నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన అవసరమన్నారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేయటం జరిగిందన్నారు. అలాగే దోమల నివారణకు కొరకు సైనోత్రిన్ పోకల్ స్ప్రయింగ్ 70 ఇండ్లకు చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు అరోగ్య సూత్రాలు, పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల ఏ వ్యాధులు రావని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అస్సిటెంట్ మలేరియా అధికారి జి వెంకట రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు, పొన్నవోలు పిహెచ్సీ వైద్యాధికారిణి పి రంగా లక్ష్మీ, ఎంపీటీసీ చిన్నప రెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి పాల్గొన్నారు.

# అమీన్ పీర్ దర్గా పెద్ద గంధ మహోత్సవం

**కడప - సూర్య వాస్తవం:** 63 సంవత్సరాలు తపస్సు గావించి ఇహ పరలోకంలో ఖ్యాతి గడించినటువంటి మహా తపస్వి యోగి సర్వసంగ పరి త్యాగి సూఫీసర్ మస్త్ సాని చిల్లా ఖష్ హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ ముహమ్మద్ ఉల్ హుస్సేనీ చిష్టి ఉల్ ఖాదరి గంధ మహోత్సవం 16 వ తేదిన శనివారం అమీన్ పీర్ దర్గాలో 11వ ఏటనే 11వ పీఠాధిపతిగా అయినటువంటి హజరత్ ఆరిఫుల్లా హుస్సేనీ ఆధ్వర్యంలో జరుగుచున్నది గంధ మహోత్సవంలో భాగంగా మొదటగా ఫకీర్లు దర్గా నుండి బాదుల్లా ఖాన్ మకన్ చేరుకొని అక్కడ చదివింపులు సమర్పించెదరు. సాయంత్రం ఆరు గంటల 30 నిమిషాలకు పీఠాధిపతి గారు మలంగ్షాను(యోగి) పీఠం మీద కూర్చోబెట్టి తన మూడు రోజుల దీక్షను ప్రారంభింపచేస్తారు ఈ దీక్షలో మలంగ్ షా నిద్రాహారాలు త్యజించి తపోభంగిమలో ఉంటూ మా దర్గా సూఫీ గురువుల యోగ తత్వాన్ని గుర్తింపచేసే విధంగా దీక్షలో ఉంటారు .అనంతరం రాత్రి 9 గంటలకు పీఠాధిపతి స్వగృహం నుండి గంధకలశం తీసుకొని మేళ తాళాలతో, ఫకీర్లతో, దేశ ప్రముఖుల పీఠాధిపతులు మరియు పుర ప్రముఖులు శిష్య కోటి బృందంతో దర్గా చేరుకొని సూఫీసర్ మస్త్ సాని చిల్లా ఖష్ హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరిఫుల్లా మొహమ్మద్ ముహమ్మద్ ఉల్ హుస్సేనీ చీష్టి ఉల్ ఖాదరి మజార్ వద్ద గంధము సమర్పించి ఫాతిహాలు ఇచ్చేదరు అనంతరం రాత్రి 10 గంటలకు గొప్ప ఖవ్వాలి కార్యక్రమం జరుగును. ఉరుసు కోసం దర్గా అంగరంగ వైభవంగా అలంకరించడం జరిగినది గంధం పనులన్నీ దాదాపుగా పూర్తి కావచ్చునని ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తుల కొరకు దర్గా పీఠాధిపతి ఆధ్వర్యంలో ఉచిత వసతి భోజన నీటి వసతి సదుపాయం కల్పించడం జరిగినది. ఉరుచుకొరకు ప్రభుత్వం వారు మంచి సదుపాయాలు చేయటం జరిగినది.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**ఆళ్లగడ్డ-సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లావెలుగోడు మండలం బోయరేవుల గ్రామంలో వెలిసిన శ్రీ ధనలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం కార్తిక పౌర్ణమి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బిల్లా యాదవ సోదరులుప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిల్లా యాదవ సోదరుల ఆధ్వర్యంలో విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు, శివ మాల ధరించిన స్వాములకు, భవాని స్వాములకు, గ్రామస్తులకు బిల్లా యాదవ సోదరులు తమ సొంత వ్యయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా బిళ్ళ యాదవ సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు అందులో భాగంగా ఈ సంవత్సరం కూడాకార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ధనలక్ష్మి అమ్మ వారి ఆశీస్సులు భక్త జనాలందరికీ ఆయురారోగ్యాలు కలిగి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాయలసీమకు అన్యాయం జరుగుతోంది




**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** రాయలసీమకు అనాది నుంచీ అన్యాయం జరుగుతున్నదని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కడప నగరంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం హై కోర్టు సీమలో పెట్టాలన్నారు కానీ పెట్టలేదు. అందరూ విస్మరించినా వైయస్సార్, జగన్ హయాంలోనే మేలు జరిగిందన్నారు. హై కోర్టు కోసం బార్ కౌన్సిల్ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసారు. జగన్ ప్రభుత్వంలో హెచ్ ఆర్సీ, వక్ఫ్ ట్రిబ్యునల్, సీబీఐ కోర్టు కర్నూలులో పెట్టారు. అన్నీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని జగన్ మూడు రాజధానుల పేరుతో కర్నూలు న్యాయ రాజధానిగా ప్రకటించారు. రెండో లా యూనివర్సిటీని కూడా కర్నూలులో పెట్టాలని ఆలోచించి భూమి, 100 కోట్ల నిధులు కూడా కేటాయించారు. దాన్ని కూడా చంద్రబాబు తరలించుకుపోయారు. గతంలో హైదారాబాద్ ఒకే రాజధాని అని నష్టపోవాల్సి వచ్చింది, అలా జరగకూడదు అని జగన్ ఆలోచించారు. కొప్పర్తి, టెక్నాలజీ సెంటర్ నీ కూడా తరలించుకుపోయారు. ఇంతటి దుర్మార్గాలను ఒక్క చంద్రబాబు మాత్రమే చేస్తాడు. రాయలసీమకు జరుగుతున్న తీరుపై టిడిపి, జనసేన, బీజేపీ నేతలు నోరు తెరవాలి. మేము వైఎస్సార్సీపీ తరపున సీమ అభివృద్ధి కోసం కలసి వచ్చే వారితో ఆందోళనలు చేస్తాం. టిడిపి వారిని, ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ దీనిపై సమాధానం చెప్పాలి. సోషల్ మీడియా కేసుల్లో ఏ వైఎస్సార్సీపీ కార్యకర్తకు అన్యాయం జరిగినా మేము అండగా నిలుస్తాం. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఇలా కేసులు పెడుతున్నారు. వైఎస్సార్సీపీకి మద్దతు నిలిచిన వారిపై దాడులు, హత్యలు చేస్తున్నారు.అధికారం శాశ్వితం కాదు. ఇంతకు పది రెట్లు అనుభవించక తప్పదు.

# గిరిజన స్వాతంత్ర్య యోధుడు బిర్సా ముండా

**చిత్తూరు - సూర్య వాస్తవం:** ముండా తెగకు చెందిన వీర స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా అని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి బి.ప్రదీప్ కుమార్ అన్నారు. చిత్తూరు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శు క్రవారం మిట్టూరు లోని శ్రీ విజయం కళాశాల సమావేశ మందిరంలో జన జాతీయ గౌరవ దివాన్ నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఓ మాట్లాడుతూ బిర్సా బెంగాల్ ప్రెసిడెన్సీలోని ఉలిహటులో (ప్రస్తుతం జార?ండ్లో ఉంది) 1875 వ సంవత్సరం నవంబర్ 15 ఒక ముండా కుటుంబంలో జన్మించారని తెలిపారు. అతని తల్లిదండ్రులు సుగణ ముండా, కర్మి హతు అన్నారు. అతని బాల్యం పేదరికం మధ్య ఒక సాధారణ పద్ధతిలో గడిచిందన్నారు.బిర్సా తన బాల్యంలో చాలా భాగం చైబాసాలో గడిపాడని, అక్కడే జాతీయోద్యమానికి ప్రభావితుడయ్యాడని చెప్పారు. శ్రీ విజయం డిగ్రీ కళాశాల పరిపాలనాధికారి ఎన్.రమణ ప్రసాద్ మాట్లాడుతూ బిర్సా విద్యార్థి దశలోనే తన మనసులో ప్రభుత్వ వ్యతిరేక, మిషనరీ వ్యతిరేక ముద్రను పెంచుకున్నారని తెలిపారు. 1890 లలో బ్రిటిష్ వారి దోపిడీ గురించి తన ప్రజలతో మాట్లాడటం ప్రారంభించారన్నారు. బ్రిటిష్ వ్యవసాయ విధానాలు ఆదివాసీ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని బిర్సా గ్రహించారని తెలిపారు. చాలా మంది ముండాలు, ఖరియాలు, ఓరాన్లు బిర్సాను తమ నాయకుడిగా అంగీకరించారన్నారు. ఇతర హిందువులు, ముస్లింలు కూడా జనాల కొత్త నాయకుడిని చూసేందుకు అప్పట్లో తరలివచ్చేరన్నారు.భగవాన్ బిర్సా ముండా జూన్ 9, 1900 న రాంచీ జైలులో బంధించబడి కేవలం 25 సంవత్సరాల వయస్సులో మరణించారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వపు పోటీల్లో ప్రథమ స్థానంలో ఏ.జోషిక నిలిచింది. ఈమెకు రూ.500. నగదు, ప్రశంసా పత్రం అందజేశారు. ద్వితీయ బహుమతి గా రూ.400 నగదు, ప్రశంసా పత్రం సకినా జెహ్రా కు అందించారు. బి.గ్రీష్మా కు రూ.300, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రాంతీయ గణాంకాధికారి ఎం.సి.బాబురెడ్డి, సిబ్బంది ఎస్.రాజకుమారి, యూత్ లీడర్ జానకిరామ్, ఎన్.వై.వి హరీష్,100 మందికి పైగా యువతీ యువకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఐవీఎఫ్ సంతానోత్పత్తి చికిత్స



**కుప్పం - సూర్య వాస్తవం:** కుప్పం పీఇఎస్ మెడికల్ కళాశాలలో ప్రసూతి విభాగం వైద్యుల ఆధ్వర్యంలో ఐవిఎఫ్ (ఇన్ విట్రో ఫర్టిలైజేషన్) సంతానోత్పత్తి చికిత్సను విజయవంతంగా చేసినట్లు ఆ కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ ఎన్. కె సుబ్రమణ్య పాత్రికేయులకు శుక్రవారం వెల్లడించారు. సంతానం కలగని దంపతులకు ఇప్పుడు పిఇఎస్ వైద్య కళాశాలలో ఈ ఐవిఎఫ్ పద్ధతి ద్వారా సంతాన భాగ్యం కలిగే చికిత్స అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పిల్లలు పుట్టని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ఉష, డాక్టర్ విశాలీ,ల నేతృత్వంలో ఈ చికిత్స చేస్తున్నట్టు ఆయన మీడియాకు వెల్లడించారు. పట్టణాలలో ఎంతో ఖరీదైన ఈ చికిత్సను పి ఈ ఎస్ వైద్య కళాశాలలో పేద ప్రజలకు తక్కువ ఖర్చులో అందుబాటులో ఉంచేందుకు తమ కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత వారం ఆరవ తేదీన ఈ ఐవీఎఫ్ చికిత్స ద్వారా కాన్పు దాల్చిన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. పిచికిత్స ద్వారా సంతానాన్ని కోరుకునే జంటలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమకు సమీపంలో ఉన్న పీఎస్ వైద్య కళాశాల ఐవిఎఫ్ సంతానోత్పత్తి చికిత్సను సద్వినియోగం చేసుకోవాలని ఆయన మీడియా ద్వారా కోరారు.

## అంబులం పూజకు విశేష స్పందన



**వీరబల్లి - సూర్య వాస్తవం:** స్థానిక హరిహర రాజుల ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో అంబులం పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గురుస్వాములు పాల్గొని అంబులం పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి ఆలయానికి విద్యుత్ దీపాలతోఘనంగా అలంకరించారు. అందం అయ్యప్ప స్వాములు భయ్యా కార్యక్రమాలు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములు దీక్షలు నిర్వహించారు. నేడు ఇరుముడి.. నేడు అనగా శనివారం రాత్రి 11 గంటలకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించబడునని గురుస్వామి వెంకటరమణ తెలిపారు.

## గువ్వల చెరువు ఘాట్‌లో లారీ బోల్తా

### - డ్రైవర్ కుమార్ తివారి మృతి



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** కడప రాయచోటి ప్రధాని రహదారిలోని గువ్వల చెరువు ఘాట్ లోని నాలుగవ ములుగు వద్ద నిన్న తెల్లవారుజామున లారీ అదుపుతప్పి బోల్తా పడింది. శుక్రవారం సి కే దీన్నె పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని లారీని బయటకు తీయగా ఉత్తరప్రదేశ్ కు చెందిన లారీ డ్రైవర్ కుమార్ తివారి లారీ కింద పడి మృతి చెందినట్లు గుర్తించారు. లారీ రాయచోటి వైపు నుంచి కడప వైపుకు వెళు తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని సిఐ శివ శంకర్ నాయక్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించినట్లు ఆయన వివరించారు.

## అయ్యప్ప స్వామి పూజలో నరేన్ రెడ్డి



**చింతకొమ్మదిన్నె - సూర్య వాస్తవం:** కడప నగర సమీపంలోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల వద్ద వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు శుక్రవారం వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పి నరేన్ రామానుజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులకు బిక్షను ఏర్పాటు చేసి వారికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాగ మల్లారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో 9 ఫిర్యాదులు



**పలాస - సూర్య వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం లో వచ్చే ఫిర్యాదులుకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన (మీకోసం) ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి 9 వినతులు స్వీకరించడం జరిగింది. ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పరిసర ప్రాంత ప్రజలు కొరకు శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## హెచ్ఎల్‌సీ కెనాల్

# తుంపెర డీప్ కట్ పరిశీలన



**నార్పల - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని తుంపెర గ్రామ సమీపంలోనీ హెచ్ఎల్సి కెనాల్ డీప్ కట్‌ను శుక్రవారం టిడిపి నాయకుడు ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు కెనాల్ డీప్ కట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతానికి రావాల్సిన నీరు ఆ ప్రాంతానికి న్యాయబద్ధంగా వినియోగించు కోవాలని రైతులు కూడా సమన్వయంతో వ్యవహరించి చివరి అయుకట్టు వరకు నీరు వెళ్లే విధంగా సహకరించాలని అన్నారు. ఆయనతో పాటు పలువురు రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్మికుల సమస్యలపై ధర్నా



**చిత్తూరు - సూర్య వాస్తవం:** ఆశా వర్కర్స్ సమస్యలపై యూనియన్ నాయకులతో జరిపిన చర్చ సందర్భంగా కోరుతూ డిఎంహెచ్ఓ కి సిహెచ్ మాత్రం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సురేంద్రన్, ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూవిడుదల కాకపోవడం ఆశ వర్కర్స్ తీవ్ర ఆందోళన గురవుతున్నారని 18న ధర్నా కార్యక్రమాన్ని కలెక్టరేట్ల వద్ద నెరవేర్చమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో హాస్టల్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 60 నుండి 62 సంవత్సరాల వయసు పెంపుదల జీవో రాకపోవడంతో ఆశ వర్కర్లు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. అనేకమంది ఆశా వర్కర్లు కాలంలో మరణించారు వీరికి బీమా సౌకర్యం అందలేదు ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ పని చేయని సెల్ ఫోన్స్ తో మెజార్టీ ఆశాలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఒక గంట పర్మిషన్ కోసం ఒక రోజు సెలవు కోసం అధికారుల దయాదాచనాలపై ఆధార పడాల్సి వస్తుంది 18న కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం చేస్తున్నామని అధికారులు తెలియజేశారు. ఆశాలందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సేంద్రియ వ్యవసాయంతోనే అధిక దిగుబడి



**ఆళ్లగడ్డ-సూర్య వాస్తవం:** సేంద్రియ వ్యవసాయం తోనే పంటలలో అధిక దిగుబడులు సాధ్యమవుతాయ షణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బోడ నవీన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ దర్శి . శ్రీనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర సాని.వేణుగోపాల్ రెడ్డిలుఅన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండల కేంద్రంలో షణ్ముఖ ఆగ్రోటె క్ సేంద్రియ ఎరువులపై రైతన్నలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు ల అవగాహన సదస్సు కార్యక్రమంలో వారు మాట్లాడుతూనేల సారవంతం సేంద్రియ ఎరువులతోనే సాధ్యమని అధిక పంటల దిగుబడి పెంచడానికి రైతన్నలు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు.పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతా యన్నారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు. మా సంస్థషణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ గత 14 సంవత్సరాలుగా రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషిచేస్తున్నారని తెలిపారు. సంస్థ ఉత్పత్తులైన వామ్ గోల్డ్ డి, న్యూట్రిన్ స్టార్, ఎస్టర్ ,కంట్రోల్ ప్లస్ ,కావచం సూష్మ పోషకాలైన తారాజింక్, శక్తి బోరాన్, భాగ్య , భాగ్యమ్యాక్స్, సేంద్రియ ఎరువులైన జీవనమిత్ర, కీర్తి అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన జీత్ మరియు ఏకలవ్యవాడిఅధికదిగుబడులుసాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. పంట పై వచ్చే చీడపీడల నివారణ గూర్చి రైతులకువివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ శంఖారావ వనభోజన మహోత్సవం



**డోన్-సూర్య వాస్తవం:** శుక్రవారం రోజున కర్నూలు లోని బీసీ భవన్ నందు బిసి నాయకులు జాతీయ కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు , జిల్లా అధ్యక్షులు మురళి మనోహర్ రాంబాబు,చంద్రశేఖర్, లక్ష్మణ్ మురళీకృష్ణ, శ్రీనివాసులు పవన్ వెంకటేష్ భాస్కర్ సురేంద్ర కృష్ణ సాయి కుమార్ సుంకన్న బాలాజీ రామకృష్ణ సురేంద్ర నాయుడు దత్తు రఘుపతి మద్దిలేటి మొదలైన బీసీ నాయకులు పాల్గొని ఈనెల 23వ తేదీ శనివారము ఉదయం 10 గంటలకు ఆదర్శ విద్య జూనియర్ కాలేజ్ నందికొట్కూరు రోడ్డు కర్నూలు నందు బీసీ శంఖారావ కార్తీక వన మహొత్సవం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడంజరుగుతుంది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలను కలుపుకొని బీసీల వనభోజన మహొత్సవం జరుపుకొని మన ఐక్యమత్యాన్ని చాటుదాం. ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి బీసీ నాయకులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొనుచున్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య డిమాండ్ల చట్టసభలలో 50% రిజర్వేషన్ కల్పించాలి, 56 బిసి కులాల కార్పొరేషన్లకు ఒక్కొక్క కార్పొరేషన్ కు 500 కోట్ల నిధులు కేటాయించాలి, బీసీల కుల గణన జరపాలి ఎవరి కుల జనాభా ఎంతో వారికి విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో వారికి అంతా వాటా, బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలి ప్రైవేటు సంస్థల్లో స్థానిక బిసి యువతకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలి, బీసీ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్ల కల్పించాలి, ఎంబీసీ కులాలకు రక్షణ చట్టం తేవాలి, పీజీ చేసే బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం కొనసాగించాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మిస్చార్జీలు మరియు కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలి పై డిమాండ్లను సాధించుకోవడం మన బీసీల హక్కు, కావున అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచు,. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రాష్ట్ర మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ మరియు చైర్మన్, మేయర్ మరియు రాష్ట్ర బీసీ కుల ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం జరుగును కావున ప్రతి ఒక్క బీసీ లు, కుల సంఘం వారు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## 20 నుండి ఇసుక నిల్వ డిపోలు ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** ఈనెల 20వ తేదీ నుండి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఇసుక సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజాకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్ లు లేనందున ఇసుక వినియోగదారుల సౌలభ్యం కోసం ఈనెల 20వ తేదీ నుండి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.

## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**చిత్తూరు - సూర్య వాస్తవం :** రాబోయే మెగా డి.ఎస్.సి నోటిఫికేషన్ నేపథ్యంలో అర్హులైన నిరుద్యోగ బిసి, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు ఆంధ్ర ప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్, చిత్తూరు నందు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతోందని, ఈ దరఖాస్తుల గడువు 20 నవంబర్ 2024 వరకు పొడిగించబడిందని,ఈ శిక్షణకు టిటిసి మరియు టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే అర్హులు అని దరఖాస్తుదారుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1,00,000/- లోపు ఉండాలి. శిక్షణలో సీట్ల కేటాయింపు బీసీలకు 66%, ఎస్సీలకు 20%, ఎస్టీలకు 14% ఉండగా, అదనంగ ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు 10% సీట్లు కేటాయించబడతాయి. రెండు నెలల శిక్షణ కాలంలో 75% హాజరు ఉన్న అభ్యర్థులకు నెలకు రూ.1500/- స్టైపెండ్ మరియు మెటీరియల్ కోసం రూ.1000/- అందజేయబడుతుంది. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు సంబంధిత పత్రాలు (ప్రొవిజినల్ సర్టిఫికేట్, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల పట్టాలు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, 3 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు) జతచేసి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి కార్యాలయము, అంబేద్కర్ భవన్, కొత్త కలెక్టరేట్, చిత్తూరు, పిన్ కోడ్-517002 చిరునామాకు 20 నవంబర్ 2024లోపు సమర్పించ వలెనని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి రబ్బానీ భాష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు టి. ప్రేమ్ (సెల్ నం: 9177429494), జె. శ్రీనివాసులు (సెల్ నం: 8520004646) లేదా dbcweo.ctr.20@gmail.com మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడమైనది.

## మొగిలి శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** బంగారుపాలెం మండలం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు కామాక్షి దేవి సమేత ఈశ్వర దేవాలయం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం భక్తులు పోటెత్తారు. మొగిలి దేవాలయానికి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి దీపారాధన కార్యక్రమాలు నిర్వహించి తమ మ్రొక్కుబడులను తీర్చుకున్నారు. దేవాలయం లోపల ఉన్న దేవత మూర్తుల వద్ద దీపాలను వెలిగించారు. మొగిలి ఆలయం లోపల దీపక్రాంతులతో కళకళలాడింది. రాబోయే మూడు రోజుల్లో రానున్న కార్తీక సోమవారం రోజున భక్తులు మరింతగా రావచ్చని ఆలయ ఈవో మునిరాజులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు సర్వదర్శనం అభిషేక ఏర్పాట్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శన ఏర్పాట్లు కల్పిస్తున్నట్లు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వారు, బయటి ప్రాంతాల వారు కూడా అధిక సంఖ్యలో వచ్చి పూజలు మరింతగా చేసి మొగిలీశ్వర స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం అందుకుంటున్నట్లు ఆలయ ఈవో మునిరాజులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం స్థానికులు పాల్గొని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి ఆలయానికి సంబంధించిన పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పాటిస్తున్నారు. దర్శన అనంతరం భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**డోన్-సూర్య వాస్తవం:** ఘనంగా డోన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మన్నే గౌతమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు పాటు పాడాలని, మొక్కలు నాటి సంరక్షిద్దామని తెలుగుదేశంపార్టీ యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి "జన్మదినం" సందర్భంగా వారు టిడిపి నాయకులతో డోన్ పట్టణంలో నెహ్రూనగర్ లోని మస్సార్ కార్యాలయం దగ్గరలో మొక్కలు నాటు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూడా చైర్మన్‌కు శుభాకాంక్షలు



**డోన్-సూర్య వాస్తవం :** శుక్రవారం రోజున కూడా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు వారి స్వగృహం కి వెళ్లి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్ మరియు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన వైసీపీ కుటుంబాలు



**పాతపట్నం-సూర్య వాస్తవం:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో శుక్రవారం నాడు బిజెపి నాయకులు సిరిపురం తేజేశ్వరరావు సమక్షంలో గొట్టిపల్లి పంచాయతీలో గల పలు గ్రామాల నుండి వైఎస్ఆర్ పార్టీ కుటుంబాలు చేరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై చేరామని అన్నారు. సిరిపురం తేజేశ్వరరావు వారందరని బిజెపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిరిపురం తేజేశ్వ రరావు మాట్లాడుతూ... కొత్తూరు మండలంలో బి జె పి పార్టీ రోజురోజుకి బలపడుతుందని ఆనంద వ్యక్తం వ్యక్తపరుస్తూ.. ప్రజల్లో పార్టీ రోజు రోజుకి బలపడడం ఎంతో ఆనందదాయమని అన్నారు. కార్యక్రమంలో సవర నాగేశ్వరరావు, సవర శంకరరావు సవర ప్రసాద్ ,సవర ,గంగారావు తోయాక ఆనందరావు, అలాగే పాతపట్నం నియోజవర్గం బిజెపి నాయకులు టి . భూపతిరావు వి. ప్రసాద్ రావు బి.భాస్కరరావు సిహెచ్. బాలకృష్ణ బడేల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

### - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నీ శివాలయాలలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన పోలీసులతో ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని, అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్ లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు పరిశీలించడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముక్యమైన కూడళ్ళలో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతోపాటు సూచికలు (సైన్ బోర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )